**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 01-02

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

03-10 జనవరి 2019, 26 రబీఉ స్సానీ, 3 జమాది ఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 03-10 సులహ్ 1398, హి.శ.


**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

لَا یُکَلِّفُ اللّٰہُ نَفْسًا اِلَّا وُسْعَھَا ؕ لَھَا مَا کَسَبَتْ وَعَلَیْھَا مَا اکْتَسَبَتْ ؕ رَبَّنَا لَا تُؤَاخِذْنَآ اِنْ نَّسِیْنَآ اَوْ اَخْطَاْنَا ۚ

మోయలేని భారం ఏ వ్యక్తి మీద కూడ అల్లాహ్ వేయడు. అతడు సంపాదించినది అతనిదే. తాను చేసిన దుష్కృతులకు అతడే శిక్ష అనుభవించును. ఓ మా ప్రభువా! మేము మరచినను, తప్పు చేసినను మమ్ములను శిక్షింపకుము.

(అల్ బఖ్రాహ్ :287)

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

ఫాతిహా అధ్యాయములో చక్రవర్తిత్వపు విశిష్టతలన్ని తెలుపబడినవి. ప్రజల శ్రేయస్సుకు పాటుపడే ఈ విశిష్టతలన్నియు ఒక చక్రవర్తిలో ఉండవలెనని తెలుస్తుంది. కావున ఫాతిహా అధ్యాయములో సకల లోకాల సంరక్షకుడు అనే పదం ఈ విశిష్టతకు సాక్ష్యమిస్తుంది.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఇవన్నియు దేవుని రాజ్యం లేకుండానే జరుగుచున్నాయా?. అంతేగాకా ఆకాశపు వ్యవస్థ ఒకే విధముగా ఒకే కక్ష్యలో కొనసాగుతుంది. వాటి కొనసాగింపులో స్పష్టముగా బహిర్గతమయ్యే మార్పులేవి మనకు కనిపించడం లేదు. కాని భువి మాత్రం వేలాది మార్పులు చేర్పులకు, నూతనోత్సవంనకు సంకేతముగా నిలుస్తుంది. ప్రతి రోజు కోట్లాది మంది ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోతున్నారు, కోట్లాది మంది పుట్టుకొస్తున్నారు. అన్ని రంగాలు, అన్ని కోణాలు ద్వారా ఒక ఆధిపత్యం గల రూపకర్త ఉన్నాడనే భావనను కలిగిస్తున్నాయి. అయినా కూడ ఇప్పటి వరకు భువిపై దేవుని రాజ్యం స్థిరపడలేదా?. దేవుని రాజ్యం భువిపై ఎందుకు స్థిరపడలేదనే విషయంపై ఇప్పటి వరకు ఇంజీల్ ఎలాంటి సాక్ష్యమును ప్రవేశపెట్టలేదు. కాని మసీహ్ తోటలో తనను కాపాడమని రాత్రియంతయు దుఆ చేయడం, ఆ దుఆ స్వీకరించబడడం, (ఇబ్రానియా, ఆధ్యాయం 5, సూక్తి 7లో తెల్పినట్లుగా) అయినా కూడ దేవుడు వారిని విడిపించుటలో సఫలీకృతుడు కాకపోవడం వంటివి ఆకాలంలో దేవుని రాజ్యం భువిపై స్థిరపడలేదని చెప్పుటకు క్రైస్తవులకు ఒక ఆధారముగా నిలబడవచ్చును. కాని మేము అంతకు మించిన ఎన్నో కష్టాలను చూశాము, వాటి నుండి మోక్షమును పొందాము. దేవుని రాజ్యంను మేము ఎందుకు వ్యతిరేకించెదము. ఏ హత్య చేయకున్నను కేవలం ధార్మిక భేదాభిప్రాయల వలన నిందారోపణ చేయుచూ ఫిలాతూస్ న్యాయస్థానములో యూదులందరు కలసి చేసిన ఫిర్యాధు కన్నా మార్టన్ క్లార్క్‌ను నేను హత్య చేయించాలని చూసినట్లుగా అతడే స్వయముగా కెప్టన్ డగ్లస్ న్యాయస్థానములో నాపై వేసిన వ్యాజ్యము ఏమైన చిన్నదా?. కాని దేవుడు ఆకాశాధికారి అయినట్లే ఈ భూమండలానికి కూడ రాజుయే కావున ఇలాంటి సంఘటన ఒకటి జరుగబోతుందని నాకు ముందునుండే తెలియజేశాడు. అంతేగాకా అతడే స్వయముగా విముక్తిని కలిగించెదనని శుభవార్తను కూడ అందించాడు. ఆ శుభవార్తను ముందుగానే కొన్ని వందల మందికి వినిపించడం జరిగింది. అలా చివరికి నన్ను విముక్తిడిని చేశాడు. క్రైస్తవులు, ముసల్మానులు, హైందవులు కలసి కట్టుగా నాపై మోపిన ఈ వ్యాజ్యము నుండి దేవుని చక్రవర్తిత్వమే నన్ను కాపాడింది. ఇలా ఒక్కసారి కాకుండా రెండు పదుల సంఖ్యలో నేను అనేకసార్లు ఈ భువిపై దేవుని చక్రవర్తిత్వమును చూశాను. దేవుని ఈ సూక్తులను నేను పదే పదే విశ్వసించసాగాను. **లహు ముల్ఖ్ స్సమావాతి వల్ అర్జ్.** (హదీద్ :3) అనగా దేవుని చక్రవర్తిత్వం భువిపై మరియు ఆకాశంపై కూడ గలదు. మరొక సూక్తి **ఇన్నమా అమరుహు ఇజా అరాదా షైఅన్ అన్ య ఖూల లహు కున్ ఫయకూన్.** (యాసీన్ :83) అనగా భూమ్యాకాశము లన్నియు అతనికి విధేయతను చూపుతున్నాయి. అతడు ఒక పనిని చేయదలచినచో కమ్ము అని ఆదేశించును, అందుకు వెను వెంటనే ఆ పనిని తన పరిపూర్ణతకు చేరుతుంది. మరల ఇట్లనెను. **వల్లాహు ఘాలిబున్ అలా అమ్‌రిహీ వల కిన్నా అక్సరన్నాసి లా యఅలమూన్** (యూసుఫ్:22). అనగా దేవుడు తన సంకల్పంపై పూర్తి పట్టు గలవాడు. కాని అనేకులు దేవుని కోపాగ్నిని, బంధించు లక్షణాలను గూర్చి ఎమరుపాటులో ఉన్నారు. మొత్తానికి ఇది ఇంజీల్ దుఆ. ఇది దేవుని దయా గుణం నుండి ప్రజలను నిరాశ పరుస్తుంది. అతని సంరక్షణ, శ్రేయస్సు, ప్రళయ దినపు తీర్మానంల పట్ల క్రైస్తవులను అజ్ఞానంలో పడేస్తుంది. పైగా భూవిపై అతని సామ్రాజ్యం స్థిరపడనంత వరకు అతడు భూవాసులకు సహాయంను అందించలేని నిస్సహాయుడిని చేస్తుంది. కాని అందుకు భిన్నముగా పవిత్ర ఖుర్ఆన్ ముసల్మానులకు నేర్పించిన దుఆ మాత్రం దేవుడు భూమండలంలో తిష్ట వేసిన చక్రవర్తుల వలే అప్రయోజకుడిగా లేడని, అతని కరుణా, దయా, సంరక్షణ, ఇతర లక్షణాలన్ని భూమండలంపై ప్రయోజనంను చేకూర్చుతున్నాయని, అతడు తన దాసులకు సహాయము నందించు శక్తిని కల్గి ఉన్నాడని, నేరస్థులను తన ఆగ్రహంతో శిక్షించునని తెల్పుచున్నది. ఆ దుఆ ఈ విధముగా గలదు. (ఫాతిహా: 2-7)

అనువాదం: ఆ సకల లోకాల సంరక్షకుడికే సకల సంకీర్తనలు. అనగా అతని చక్రవర్తిత్వంలో ఎలాంటి లోపం లేదు. ఈ రోజు లభించలేనిది రేపు లభించునని అతని విశిష్టతలు తెలుసుకోవడానికి ఏదేని ప్రత్యేక స్థితికోసం ఎదురుచుడవలసిన అవసరం లేదు. అతని చక్రవర్తిత్వపు మాధుర్యంలో ఏది వృధా లేదు. సకల లోకలను సంరక్షిస్తున్నాడు. ఆచరణల ప్రతిఫలం లేనిదే కరుణించును. ఆచరణల ప్రతిఫలానికి కూడ కరుణించును. నిర్ణయిత సమయంలో ప్రళయదినమును ఏర్పర్చును. అతనినే మేము ఆరాధించెదము. అతనినే మేము సహాయమును కోరెదము. అనుగ్రహపు మార్గాలన్నింటిని చూపమని, నీ కోపానికి కారణమయ్యే మరియు మార్గభ్రష్టులయ్యే మార్గాల నుండి దూరముగా ఉంచాలని దుఆ చేయుదుము.

సూరహ్ ఫాతియా అనబడే ఈ దుఆ ఇంజీల్ దుఆకన్న పూర్తి భిన్నముగా పవిత్రముగా ఉన్నది. ఎందుకనగా భూమండలంపై ప్రస్తుతం దేవుని సామ్రాజ్యం లేదని తిరస్కరించబడింది. కావున ఇంజీల్ ప్రకారముగా దేవుని కరుణా, దయా, సంరక్షణ, మంచి చెడుల ప్రతిఫలమునిచ్చు ఏ లక్షణము భూమండలంపై పని చేయడం లేదు. అందుకు కారణం ఇప్పటి వరకు భూమండలంపై దేవుని సామ్రాజ్యం విస్తరించలేదు. కాని ఫాతిహా అధ్యాయము ప్రకారము భూమండలంపై కూడ దేవుని సామ్రాజ్యమే కొనసాగుతుంది. అందుకోసమే ఫాతిహా అధ్యాయములో చక్రవర్తిత్వపు విశిష్టతలన్ని తెలుపబడినవి. ప్రజల శ్రేయస్సుకు పాటుపడే ఈ విశిష్టతలన్నియు ఒక చక్రవర్తిలో ఉండవలెనని తెలుస్తుంది. కావున ఫాతిహా అధ్యాయములో సకల లోకాల సంరక్షకుడు అనే పదం ఈ విశిష్టతకు సాక్ష్యమిస్తుంది. ఒక చక్రవర్తికి ఉండవలసిన మరొక విశిష్ట లక్ష్యణమేమనగా తమ రాజ్య ప్రజలకు, వాస్తవ్యులకు కావలసిన నిత్యవసర వస్తువులను ఎలాంటి ప్రతి ఫలం ఆశించకుండా వారికి అందుబాటులోకి తీసుకురావలెను. కావున " అర్రహ్మాన్ " అనే పదం ఈ విశిష్టతను సూచిస్తుంది. ఒక చక్రవర్తికి ఉండవలసిన మూడవ విశిష్ట లక్షణమేమనగా, తమ రాజ్య ప్రజలు తమ ప్రయత్నాల ద్వారా ఏదేని కార్యక్రమమును పూర్తి చేయకున్నచో, దానిని పూర్తి చేయుటకు తగిన సహాయ సహకారములను అందించవలెను.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమాలో తహ్‌రీకె జదీద్ నూతన సంవత్సర ప్రకటన వలన గతంలో నేను పర్యటించిన అమెరికా, గోయిటెమాలా పర్యటనల గురించి ప్రస్తావించలేదు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటనల వలన ఎన్నో సానుకూల ప్రభావములు వెలువడుతాయి. తమవారితో పాటు ఇతరులతో ఏర్పడు అనుబంధములు మరియు జమాఅత్ వ్యవస్థతో పాటు అనేక విషయములను ప్రత్యక్షంగా చూచినందున వివిధ విషయములను గురించి నాకు కూడ అవగాహన కలుగుతుంది.

నేనిప్పుడు పర్యటనలను గూర్చి ప్రస్తావించెదను. నిజానికి అమెరికా రాజకీయ నాయకులు , విద్యావంతల శ్రేణి, సామాన్య ప్రజలు కూడ అధికశాతం మంచి విషయమును విని ప్రోత్సహింతురు. ఇస్లాం స్వచ్ఛమైన బోధన వారికి చేరలేదు. సందేశము అందినవారు, జమాఅత్‌తో సంబంధము గల వారు ఇస్లాం గురించి సదాభిప్రాయం కలిగివున్నారు. కావున ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును అమెరికాతో పాటు ప్రపంచములో కూడ సరైన పద్ధతిలో వ్యాపింపజేయుటకు తీవ్రంగా శ్రమించుట మన కర్తవ్యము. ఇస్లాం సందేశము ముస్లిమేతరులకు కనువిప్పు కల్పించడమే గాకుండా, ఇస్లాం సౌందర్యాన్ని, శాంతియుత బోధనలను బహిర్గతమొనర్చును. ఫలితముగా మన సందేశముతో ముస్లిమేతరులకు ఇస్లాం బోధన తెలిసినట్లే అహ్మదీయులు కాని ముస్లిములకు కూడ నిజమైన ఇస్లాంను గూర్చి తెలిసిపోవును.

ప్రారంభ వేడుకలో బాల్టిమూర్ మేయర్ కూడ పాల్గొన్నారు. వారిట్లనిరి. మీరు శాంతి గురించి మాట్లాడినారు. నేడు ఈ సందేశము ఎంతో అవసరమైనది. కేవలం మా నగరములోనే కాక మొత్తం రాష్ట్రములో, మొత్తం యు.ఎస్.ఏలో, అనంతరం ప్రపంచమంతటా దీని అవసరము ఎంతో వున్నది. ఈ సందేశమును ప్రతి ఒక్కరు వినవలెనని ఆశిస్తున్నాను. మనము విన్నచో ప్రపంచ సమస్యలకు ఏకైక పరిష్కారం శాంతి అని, మనము పరస్పరం ఒకరినొకరం ప్రేమపూర్వకంగా చూసుకోవాలని మనకు స్పష్టమగును.

మరల 51వ జిల్లాకు చెందిన వర్జీనియా దేశపు ప్రతినిధి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. ఈ సందేశం ఎంతో అద్భుతమైనది. ఆకర్షించునది. ప్రత్యేకించి నేటి అమెరికా పరిస్థితులకు ఈ సందేశం ఎంతో అవసరం. ప్రేమాభిమానాలు, ఐక్యమత్యము కూడినది మీ సందేశం. తమపై ఇతరులకు ప్రాధాన్యతనిమ్ము, నిస్వార్థముగా సేవ చేయుము. నేటి రాజకీయ పరిస్థితులలో మనకు ఇలాంటి సందేశమే కావలెను. తమపై ఇతరులకు ప్రాధాన్యత నిచ్చు సందేశం చాలా గొప్పది, ఆధ్యాత్మికతో కూడుకున్నది. తమ పొరుగు వారిని పట్టించుకోవడం, ఇతరులకు సౌకర్యాలు కల్పించడం వంటివి చాలా గొప్ప విషయాలు. ఇలాంటి సందర్భాలలో సాధారణముగా వ్యక్తులు గర్వమును ప్రదర్శించెదరు. కాని మీరు మాత్రం ఇతరులకు ప్రాధాన్యతనిమ్మని బోధించారు.

మరల ఎక్వడోర్ నుండి విచ్చేసిన ఒక నూతన అహ్మది ఇట్లనిరి. వర్తమాన ఖలీఫా రావడం వలన నాకొక అరుదైన నిధి లభించినది. ఆధ్యాత్మికత, శాంతి, ఆనందము, సంతోషకరమైన భావాలు నన్ను సంతరించుకున్నవి. నాకు చాలా తృప్తి కలిగినది. బైఅత్ సందర్భమున వారు తమ పవిత్ర హస్తమును నా చెయ్యిపై పెట్టుట నాకెన్నడు లభించని సత్కారమిది.

యాస్మిన్ గోమేజ్ గారిట్లు తెల్పిరి. ఎంతో మరుపురాని అద్భుత క్షణాలు. మరిచిపోలేని అనుభూతి. నాలో కలిగే ఉద్వేగం వలన ఆనందభాష్పాలు కారాయి. ఖలీఫాతో జరిగిన భేటి తరువాత నా జీవితంలో ఒక మార్పు కలుగుతుందని నేను ఆశిస్తున్నాను.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 16 నవంబర్ 2018 ( 16 నబువ్వత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమాలో తహ్‌రీకె జదీద్ నూతన సంవత్సర ప్రకటన వలన గతంలో నేను పర్యటించిన అమెరికా, గోయిటెమాలా పర్యటనల గురించి ప్రస్తావించలేదు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటనల వలన ఎన్నో సానుకూల ప్రభావములు వెలువడుతాయి. తమవారితో పాటు ఇతరులతో ఏర్పడు అనుబంధములు మరియు జమాఅత్ వ్యవస్థతో పాటు అనేక విషయములను ప్రత్యక్షంగా చూచినందున వివిధ విషయములను గురించి నాకు కూడ అవగాహన కలుగుతుంది.

మూడూ పెద్ద లాభములు చేకూరును. (1) భేటీలు, మస్‌జిద్‌ల ప్రారంభోత్సము లేదా వేడుకలు మొదలగు వాటి ద్వారా ఈ దేశములలో విద్యావంతుల శ్రేణి, పలుకుబడి గల ప్రజలతో సత్సబంధములు ఏర్పడును. (2) రెండవ విషయము మీడియా ద్వారా ఇస్లాం, అహ్మదియ్యత్ పరిచయం, నిజమైన బోధన ప్రజలకు అందును. (3) మూడవ పెద్ద విషయమేమనగా జమాఅత్ సభ్యులతో వ్యక్తిగత సంబంధము, పరిచయం ఏర్పడును. తద్వారా వారి విశ్వాసము, వినమ్రత వారి మధ్య ప్రేమాభిమానాలు, సోదరభావం పెరిగిపోవును. వర్తమాన ఖలీఫాను జమాఅత్ సభ్యులు ప్రత్యక్షముగా కలుసుకోవడం వలన, చూడడం వలన, సంభాషణలు ఆలకించడం వలన వారిలో అసాధారణమైన మార్పు ఏర్పడుతుంది, మనోభావాలు కూడ పటిష్టమగును. వారి దేశాల పరిస్థితులను బట్టి వారికి ప్రత్యక్షముగా జుమా ప్రసంగాలలో విలువైన సూచనలు ఇవ్వడం జరుగుతుంది.

ఈ పర్యటనలో భాగంగా అమెరికాలో మూడు మస్‌జిద్‌లను ప్రారంభించు అనుగ్రహము లభించెను. అల్లాహ్ తాలా ఆయా మస్‌జిద్‌లను నమాజ్ సల్పువారితో ఎల్లప్పుడు నింపియుండును గాక!, జమాఅత్ సభ్యుల విశ్వాసం, వినమ్రతలను పెంపొందించును గాక!. నేను ఎక్కడికి వెళ్ళినా అనగా ఫెలాడెల్ఫియా,హ్యూస్టన్, వాషింగ్‌టన్ మొ॥నవి అక్కడి యువకులు, స్త్రీ, పురుషులు తమ అధిక సమయమును మస్‌జిద్‌లలోనే గడిపినారు. మీరు పర్యటించడం వలన త్వరత్వరగా మస్జిద్‌కు చేరుకోవాలని పిల్లలు పదే పదే హంగామా చేసేవారని పిల్లల తల్లిదండ్రులు, ఇతర బంధువులు నేటికి కూడ నాకు లేఖలు వ్రాస్తున్నారు. దీనితో ఖిలాఫత్‌తో వారికి గల అనుబంధము బహిర్గతమయ్యేది. అందుకే వారు మస్‌జిద్‌నకు వచ్చి అధిక సమయము మస్‌జిద్‌లోనే గడిపేవారు.

ఈ సంవత్సరము అమెరికాలో పౌరసత్వం పొందుటకు, మరియు వలస వాదులుగా చేరుకున్న వారిలో పాకిస్తాన్ అహ్మదీయుల సంఖ్య అధికముగా ఉన్నది. వీరందరు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ మలేషియా, థాయిలాండ్, శ్రీలంక, నేపాల్ మొ॥లగు దేశాల నుండి ఇక్కడికి చేరుకున్నారు. వారిని కలుసుకున్నప్పుడు మనస్సు ఎంతో ఉద్వేగంనకు గురిఅవుతుంది.

అల్లాహ్ తాలా వీరందరికి ఇక్కడ సౌకర్యాలు కల్పిస్తూనే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వాలనే ఆలోచన ఎల్లప్పుడు అధికముగా

ఏర్పడునట్లు, మరియు ఈ రంగుల ప్రపంచములో తలమునకలు కాకుండా చేయుగాక!

నేనిప్పుడు పర్యటనలను గూర్చి ప్రస్తావించెదను. నిజానికి అమెరికా రాజకీయ నాయకులు , విద్యావంతల శ్రేణి, సామాన్య ప్రజలు కూడ అధికశాతం మంచి విషయమును విని ప్రోత్సహింతురు. ఇస్లాం స్వచ్ఛమైన బోధన వారికి చేరలేదు. సందేశము అందినవారు, జమాఅత్‌తో సంబంధము గల వారు ఇస్లాం గురించి సదాభిప్రాయం కలిగివున్నారు. కావున ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును అమెరికాతో పాటు ప్రపంచములో కూడ సరైన పద్ధతిలో వ్యాపింపజేయుటకు తీవ్రంగా శ్రమించుట మన కర్తవ్యము. ఇస్లాం సందేశము ముస్లిమేతరులకు కనువిప్పు కల్పించడమే గాకుండా, ఇస్లాం సౌందర్యాన్ని, శాంతియుత బోధనలను బహిర్గతమొనర్చును. ఫలితముగా మన సందేశముతో ముస్లిమేతరులకు ఇస్లాం బోధన తెలిసినట్లే అహ్మదీయులు కాని ముస్లిములకు కూడ నిజమైన ఇస్లాంను గూర్చి  తెలిసిపోవును. అహ్మదీయులు కాని ముస్లిములు మనతో ఇస్లాం అందమైన బోధనను విన్నప్పుడు మనము ఎలాంటి సంకోచానికి గురి కాకూడదని వారికి కూడ ఆత్మస్థైర్యం లభిస్తుంది. ఇలా చాలా చోట్ల అనుభవం కల్గినది. అమెరికాలో కూడ అనుభవం కల్గినది. ఈ విషయాన్ని వారు కూడ అంగీకరించారు. వాస్తవానికి ప్రపంచ సమస్యల పరిష్కారము ఇస్లాం ద్వారనే లభించును. ఇస్లాం ద్వారనే  ప్రపంచ శాంతి సామరస్యతలు నెలకొనును.  సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి కూడ ఇస్లాం మార్గం చూపును. ఇస్లాం అందమైన బోధనను మీరు ఎంతో గొప్ప రీతిలో వెల్లడిస్తారని అహ్మదీయులు కాని ముస్లిములు కూడ అభిప్రాయపడ్డారు. ముస్లిమేతరులు ఈ సందేశాన్ని ఆలకించి ఆశ్చర్యమును వ్యక్తపరుస్తారు. పైగా ఇవే ఇస్లాం బోధనలైనచో నిశ్చయముగా ఇస్లాం ధర్మమే విజయం సాధించునని తమ అభిప్రాయాలను కూడ వ్యక్త పర్చుచున్నారు. పలువురు అతిథుల విశ్వాస భరిత అభిప్రాయాలను ప్రస్తావించెదను.

ఫెలాడెల్ఫియాలో మస్‌జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవ సమావేశంలో ప్రముఖులు డ్వాయిట్ ఎవన్స్  అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. వారు ఎంతో మర్యాదపూర్వకముగా నన్ను ఆహ్వానిస్తూ ఇట్లనిరి. ఈ పెద్ద నగరములో నేను మీకు స్వాగతం పలుకుచున్నాను. అన్నా చెల్లల వంటి ఆప్యాయత గల నగరమిది. ఫెలాడెల్ఫియా పాలక వర్గము తరపున నేను ముస్లిం కమ్యునిటికి చెప్పదలచినదేమనగా మీ శాంతియుత సందేశమునకు స్వాగతం పలుకుచున్నాను. మరల వారట్లనిరి. కొందరు అమెరికన్‌లు గత సంవత్సరము ఇస్లాంకు వ్యతిరేకముగా తమ అభిప్రాయాలను తెల్పినారు. కాని ఇక్కడి అధిక జనాభ మీకు స్వాగతం పలుకుతుందని నేను ఈ సందర్భమున మీకు తెలియజేయుచున్నాను. మేము మీకు తోడుగా వున్నాము. ద్వేషము, అసూయ, తీవ్రవాదమునకు వ్యతిరేకంగా మేము నిలబడినాము. మరల వారు తమ వ్యక్తిగత అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. శాంతిని స్థాపించుకొనుటకు మీరు ఎంతో గొప్ప సందేశమందించిరి. దురదృష్టం కొలది నేడు మేము ఈ అమెరికాలో చీకటి జీవితంను కొనసాగిస్తున్నాము. ఇలాంటి సందర్భములో ఈ సందేశమునకు ఎంతో ప్రాధాన్యత సంతరించును. కావున ముస్లిం కమ్యూనిటి కేవలం అమెరికాకే కాకుండా  ప్రపంచ మంతటికి ఎంతో ముఖ్యమో మనకు అర్థమవుతుంది. భవిష్యత్తులో కూడ మనకు నమ్మకం, శాంతియుత జీవనమే కావలెను. ఫెలాడెల్ఫియా లో గల ధార్మిక స్వేచ్ఛ ఎంతో విలువైనది. అంతేగాకా ఫెలాడెల్ఫియాలో అన్ని ధర్మాల వారు  స్వేచ్ఛగా వ్యవహరించవచ్చునని గతంలో ఒప్పందం కూడ జరిగినది. ఇదొక అద్భుత అవకాశం. ఈ అవకాశం వలనే మీరు ఇక్కడ ఒక అద్భుత మస్జిద్‌ను నిర్మించుకున్నారు.

ఇవి వారి ఆలోచనలు. అక్కడికి మేయర్ మరియు ఇతర రాజకీయ నాయకులు కూడ వచ్చారు. అనంతరం మేయర్ జాన్ కేని గారిట్లనిరి. మత స్వేచ్ఛ అనేది ఈ నగర ప్రాథమిక సూత్రములలో ఒకటని ఫెలాడెల్ఫియా నగర చరిత్ర మనకు తెలుపుచున్నది. ఈ నగరము దీని ఆధారముగనే నిర్మించబడెను.  నిస్సందేహంగా మనము విభిన్న జాతులకు, వంశములకు చెందిన వారమైనను ఈ నగరము ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకును. అందుకే మనము కలిసి మెలిసి పని చేయవలెను, పరస్పరం ఒకరు మరొకరిని గౌరవించుకోవలెను. మనము కలిసి వుండగలమని, మన సమస్యలను, మన పిల్లల సమస్యలను తుది ముట్టించగలమని ప్రపంచానికి చాటి చెప్పుదాం. ఇదే అసలైన ఇస్లాం బోధన. ఈ బోధనలను ఇతరులు అలవర్చుకొనుచుండగా ముసల్మానులు మాత్రం మర్చిపోతున్నారు.

మరల ఈ కార్యక్రమములో ఒక న్యాయమూర్తిగారు హెగ్రి షివార్టజ్ పాల్గొన్నారు. వారిట్లనిరి. నేను  ఈ జమాఅత్‌ను గత 25 సంవత్సరాలుగా పరిశీలిస్తున్నాను. ఇక్కడి జమాఅత్ అధ్యక్షుల వారితో అనేక సార్లు డిన్నర్‌చేస్తూ కూడ అనేక సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. నేను ప్రసంగించిన తరువాత మరల వారిట్లనిరి. ఈ సందేశం ఎంతో ప్రేమానురాగాలతో కూడినది, ఐక్యమత్యమును పెంపొందించునది. ఈ సందేశమును అర్థం చేసుకున్నచో మనమందరము ఎంతో ఆనందముగా జీవించగలము.

మరొక ఆఫ్రికన్ నూతన ముస్లిం సోదరుడు ఇలా తెలిపెను. ఇక్కడ మస్జిద్ చాలా అవసరం. ఇదెంతో  చక్కటి కేంద్రముగా ఏర్పడింది. సమాజాన్ని చక్కదిద్దుటకు కనీసం 10 సంవత్సరాలు పడుతుందని చెప్పుకొస్తుంటారు. కాని నేను కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే సమాజం చక్కబడడంను గుర్తించాను.   సంకల్ప బలమున్నచో కలసికట్టుగా పని చేయవచ్చునని ఈ అంశమే నిరూపిస్తున్నది.  నేను ప్రసంగించిన తరువాత మరల వారిట్లనిరి. ఇదెంతో అద్భుత సందేశం. మీ ప్రతి మాట హృదయమును ప్రభావితం చేసింది. వీరు అహ్మదీయులు కారు, కేవలం ఇస్లాంను  మాత్రమే స్వీకరించారు.

మరల ఆఫ్రికాకు చెందిన అమెరికన్ మహిళ తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. ఈ ప్రసంగం ద్వారా నేను ఎంతో నేర్చుకోగలిగాను. ఇకపై దీనిని మనమందరం మన జీవిత భాగముగా మల్చుకుంటామని ఆశిస్తున్నాను. ఒకవేళ మనము వీటిని ఆచరించినచో  మనము సన్మార్గంలో నడిచిన వారమవుతాము. వీరు కూడ అహ్మదీయులు కారు.

మరల హానియా అనే మహిళ తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. మీరు అందిస్తున్నటు వంటి ఈ సందేశం ద్వారా ఇస్లాంకు వ్యతిరేకముగా వ్యాపింపజేస్తున్న ద్వేషాన్ని రూపుమాపిన వారగుదురు. ఇక్కడ ముసల్మానుల ఒక కేంద్రము ఏర్పడడం నిజముగా నాకు ఆనందముగా ఉన్నది. ప్రజలలో ఇస్లాం పట్ల ద్వేషం గలదు. ఇది మంచిది కాదు. మీ సందేశం ఆలోచింప జేస్తుంది.  ఈ సందేశం విస్తృతముగా విస్తరించాలని ఆశిస్తున్నాను. అమెరికా ప్రజలు  ఇస్లాం వాస్తవమును గుర్తించాలి.

ఒక స్థానిక కౌన్సిలర్ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొనిరి. వారిట్లనిరి. మీ ప్రేమపూర్వక సందేశం ఎంతో అవసరమున్నది. ప్రస్థుత తరుణంలో మీ శాంతి సందేశము ఎంతో అవసరముండెను. నేను ఇక్కడికి రావడం ఎంతో అదృష్టముగా భావిస్తున్నాను. ఈ మస్జిద్‌ను నా కన్నుల ముందు నిర్మించడంను నేను చూశాను. ఇక్కడ నిర్మించిన ఈ మస్జిద్ ఇక్కడి వారందిరికి శుభములను చేకూర్చుగాక! కనుక ఈ సందేశము చాలా ప్రాముఖ్యతను సంతరించుకొనెను. ఇరుగు పొరుగు వారికి చేదోడు వాదోడుగా వుంటామని మీరిచ్చిన సందేశము ఇక్కడ ఫెలాడెల్ఫియాలోనే కాక అమెరికా మొత్తంలో విస్తరింప జేయవలసిన అవసరమున్నది.

ఫాలస్తీన్ నుండి వచ్చిన ఒక ముస్లిం మహిళ కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. మీ సందేశం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. నేను ఫాలస్తీన్‌కు చెందిన ఒక చిన్న గ్రామానికి చెందిన మహిళను. నేను బాల్యంలో నేర్చుకున్న బోధనలను  ఈ రోజు మీ ప్రసంగంలో ఆలకించడం జరిగింది. ఇక్కడ ప్రస్తావించబడిన బోధనలే అసలైన ఇస్లాం బోధనలు. మనం ఏ వర్గానికి చెందిన వారమైన శాంతిని స్థాపించుటకై అందరం కలసి కట్టుగా పని చేయాలి. మీరు వాస్తవానికి ముస్లిం తెగలన్నింటికి ప్రాతినిధ్యం వహించారు. సద్భావన కల్గిన వారి అభిప్రాయాలు పై విధముగ గలవు.  కాని అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ముస్లిం తెగలకు సరైన విధముగా ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఇతర ముస్లింలు  కూడ గుర్తించినచో ఎంతో బాగుండును.

మరొక మహిళ ఉపాధ్యాయురాలు తమ అభిప్రాయమును ఈ విధముగ తెలియపర్చిరి. మీ శాంతి సందేశం ఎంతో గొప్పగా ఉన్నది. నేను క్యాథలిక్ తెగకు  చెందిన మహిళనైనను మీ ప్రతి ఒక్క మాటను ఏకీభవిస్తున్నాను. ఇస్లాం శాంతి సందేశము నిస్తుందని, మానవత సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని నేను ఈ సందర్భముగ ఖచ్చితముగా చెప్పగలను.

ఒక విశ్వవిద్యాలయపు కులపతి ప్రాతినిధ్యం వహిస్తు మన కార్యక్రమములో పాల్గొన్న ఒక ప్రొఫెసర్ తమ అభిప్రాయాన్ని ఈ విధముగ తెలిపారు. మీరు ఈ పట్టణ ప్రజల ఉజ్వల భవిషత్తు గూర్చి వ్యక్తపర్చిన అభిప్రాయాలు రాబోవు తరాల వారికి ఉపయోగపడును కాని నేటి తరానికి కాదు. కేవలం నేటి సమాజం గూర్చి కాకుండా రాబోవు తరాల గూర్చి సూచనలు ఇవ్వడం, ముందు చూపు కల్గి ఉండడం మీలో ఒక ప్రత్యేకతని నేను గ్రహించాను. ఆ తరువాత వారు నా ప్రసంగంను గూర్చి ఉత్తమ పదజాలలతో కొనియాడారు. మరల వారిట్లనిరి. మీరు ఇక్కడ ఒక భీజంను విత్తారు. దానిని కాపాడుకోవడం, పెంచి పెద్ద చేయడం, దానిని సోదరభావాలు గల ఒక మహా వృక్షముగా తీర్చిదిద్దడం మా అందరి కర్తవ్యం.

మరొక మహిళ తమ మనోభావాలను ఎంతో ఉద్వేగంతో ఇలా వ్యక్తపర్చారు. మీ ప్రసంగ పదాలను కన్నీటితో అద్దుకోవాలి. ఎంత మంది ఇలాంటి ప్రసంగాలను చేయగలరు?. ఇది ఒక అద్భుతం. నేను నా ఉద్వేగంను అదుపుచేసుకోలేక పోతున్నాను. తమ సందేశాన్ని విస్తరింపజేయుటకు గట్టిగా, ఉగ్రాగుతులు ఊగించే విధముగా ప్రసంగించవలసిన అవసరం ఏమి లేదు. మీరు ఆ సందేశంను ఎంతో ప్రేమగా, ఆప్యాయతతో మదిలో ఇమడింపజేశారు. పేదల సహాయం కొరకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటామని నేను ముందే చెప్పాను. వారికి ఎలాంటి సమస్య ఉన్న మేము దానిని తీర్చుటకు అన్ని విధాలుగా కృషి చేస్తాము.

ఒక అహ్మదియేతర మస్జిద్ ఇమాం కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. అహ్మదియ్యా జమాఅత్ చేసిన ఖుర్ఆన్ అనువాదం వలన నేను మొదటిసారిగా అహ్మదీయులతో కలిసాను. వారి వద్ద మౌల్వీ ముహమ్మద్ అలి గారి అనువాదం గలదు. మరల వారిట్లనిరి. మీ సందేశం ఎంతో అద్భుతమైనది. నేను నూటికి నూరు శాతం మీతో ఏకీభవిస్తున్నాను. ఇదే మా ధ్యేయం, సంకల్పం. మనమందరం ఆధమ్ సంతానం, కావున మనలో ప్రతి ఒక్కరు ఇతరుల మెరుగైన జీవితం కోసం కృషి చేయాలి. మనమందరం కలసి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశంను వ్యాపింపజేయాలి. అల్లాహ్ తాలా వీరిని కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణకు తోడ్పడే విధముగా అనుగ్రహించు గాక!.

అనంతరం బైతుస్సమద్ పేరున గల బాల్టీమూర్ మస్జిద్ ప్రారంభోత్సవము కూడ జరిగెను. గతంలో ఇదొక చర్చి భవనం, దీనిని కొనుగోలు చేసి, పున:నిర్మాణం చేయించి మస్జిద్‌గా మార్చడం జరిగింది. దైవికముగా ఈ భవన నిర్మాణం పూర్తిగా 99.9% ఖిబ్లా దిశను కలిగి ఉన్నది. అందువలన దీని పున:నిర్మాణంలో అంతగా మార్పు చేయవలసిన అవసరం రాలేదు. అక్కడ నేను ఈ మస్జిద్‌ను గూర్చి వివరముగా ప్రస్తావించలేదు. కావున ఇప్పుడు దాని వివరణలు తెలుపెదను. ఆ భవనం కొనుగోలు కోసం 20 లక్షల డాలర్లను ఖర్చు చేశారు. అందులో పురుషులకు, స్త్రీలకు వేరు వేరు ప్రాంగణములు గలవు. అందులో సుమారు 400 మంది నమాజ్ సలుపెదరు. ఇవియే గాకుండా కార్యాలయాలు, గ్రంధాలయం, తరగతి గదులు, వంటగది, భోజన ప్రాంగణం వంటివి గలవు. జాతీయ రహదారిపై ఈ భవనం గలదు. ఈ రహదారిపై రోజుకు సుమారు 45వేల వాహనాలు ప్రయాణిస్తుంటాయి.

ప్రారంభ వేడుకలో బాల్టీమూర్ మేయర్ కూడ పాల్గొన్నారు. వారిట్లనిరి. మీరు శాంతి గురించి మాట్లాడినారు. నేడు ఈ సందేశము ఎంతో అవసరమైనది. కేవలం మా నగరములోనే కాక మొత్తం రాష్ట్రములో, మొత్తం యు.ఎస్.ఏలో, అనంతరం ప్రపంచమంతటా దీని అవసరము ఎంతో వున్నది. ఈ సందేశమును ప్రతి ఒక్కరు వినవలెనని ఆశిస్తున్నాను. మనము విన్నచో ప్రపంచ సమస్యలకు ఏకైక పరిష్కారం శాంతి అని, మనము పరస్పరం ఒకరినొకరం ప్రేమపూర్వకంగా చూసుకోవాలని మనకు స్పష్టమగును.

ఒక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ బాల్టిమూర్ మన కార్యక్రమములో పాల్గొని ఇట్లనిరి. మనలో అనేక విభేదాలు ఉన్నప్పటికి అనేక విషయాలలో ఒకే అభిప్రాయమును కల్గి ఉన్నాము. ఇదొక మహా అద్భుతమైన సందేశము. దీని ద్వారా మనము సమాజములో ఒక ముఖ్యమైన మార్పు సృష్టించగలము. మనమందరం కలసి పని చేయాలి, పరస్పరం గౌరవించుకోవాలి. యు.ఎస్.ఏ.సమాజానికి ఈ సందేశము చాలా విలువైనది. మనమందరం అమెరికన్ వారసులమైనందున మనం మనకోసమే కాకుండా మన పిల్లల భవిష్యత్తుకోసం కలసి పని చేయవలసి ఉంటుంది. సమాజంలో అందరం కలసి ముందుకు వెళ్ళవలసి ఉంటుంది. ఈ మహా గొప్ప సందేశము నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది.

48 జిల్లాలకు రాష్ట్ర ప్రతినిధి అయిన ఒక మహిళ అధికారి కూడ మన కార్యక్రమములో పాల్గొనిరి. వారిట్లనిరి. ముసల్మానుల ప్రస్తావనతో సమాజం ఆందోళన చెందుతున్న ఈ ప్రత్యేక పరిస్థితులలో మరియు ఈ దేశంలో చెలరేగుతున్న వంశపారంపర పోటిలో మీ సందేశంను ఆలకించి నేను చాలా ప్రభావితు రాలినైయ్యాను. ఇలాంటి పరిస్థితులలో కూడ మీరు మా బాధ్యతల గురించి సూచించినందుకు నేను చాలా ఆనందిస్తున్నాను. అందరిని ప్రేమించు ఎవ్వరిని ద్వేషించకు అని మీరు మాకు చెప్పినారు. ఈ విషయములే మాకు అవసరమున్నవి. ప్రేమ, శాంతి, సమన్యాయం విషయంలో బాల్టిమూర్ ఉన్నత ప్రమాణాలను అవలంభించవలసి యున్నది. ఆ మహిళ ప్రతినిధి భర్త కూడ కార్యక్రమములో పాల్గొన్నారు, వారిట్లనిరి. ఇది చాలా అద్భుతమైన సందేశమని నా భార్య తెల్పినది. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఇక్కడ పర్యటించినందున కలిగిన ప్రభావములో మేము సమాజ ఔన్నత్యము కొరకు ఎంత కృషి చేసినా అట్టి ప్రభావం సాధ్యమయ్యేది కాదు.ఈ ముస్లిం కమ్యూనిటి కేవలం ఇక్కడే గాకుండా అమెరికా మొత్తంలో అహ్మదియ్య జమాఅత్ ఒక గొప్ప అదర్శమును నెలకొల్పుతుంది.

ఫాదర్ జో అను ఒక ఫాద్రి గారు కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. వారిట్లనిరి. మీరు ప్రసంగిస్తున్న సమయంలో మీ ప్రతి పదానికి నేను సంగీభావంను తెల్పుచుంటిని. ఎందుకనగా నేను బాల్టిమూర్‌లోని మస్జిద్‌కు అనేక సార్లు వెళ్లాను. మీరు తెల్పిన విధముగానే గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి ఇతర మస్జిద్‌లలో ఆచరించుటను నేను చూశానని పూర్తి నమ్మకముతో తెల్పుచున్నాను. మస్జిద్ అన్ని వర్గాల వారి కోసం తెరచి ఉంచబడింది. నేను అనేక సార్లు జుమ సమయంలో మస్జిద్‌కు వెళ్ళాను. నేను ఇక్కడ ప్రసంగించిన విషయాలన్నింటిని అక్కడ ప్రత్యక్షముగా చూశాను. ఈ విషయాలను ఆలకించినందున నాకు చాలా ఆనందము కల్గినది. ఇక్కడ వివిధ వర్గాలకు చెందిన వారు ఏకమైనారు. శాంతి స్థాపన కోసం చర్చించు కొంటున్నారు. ఈ విషయాలు కేవలం మన పట్టణానికే గాకుండా నేడు ప్రపంచమంతటికి వీటి ఆవశ్యకత చాలా ఉన్నది.

మరొక మహిళ అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించినది. నేటి పరిస్థితుల దృష్ట్యా ఈ ప్రసంగం నాకు ఒక గొప్ప సందేశముగా గోచరించినది. ముస్లింలు, ముస్లిమేతరులు, నల్లవారు, తెలుపువారి మధ్య అనేక భేదభావాలు గలవు. వీటన్నింటిని రూపుమాపు మార్గమును మనం అన్వేషించవలెను. ఇది పరస్పరం గౌరవించుకోవడం వలనే సాధ్యమవుతుంది. పొరుగువారిని గూర్చి మీరు ఇచ్చిన వివరణ, పొరుగు వారితో వ్యవహరించవలసిన విధానంను గూర్చి మీరు తెల్పిన విషయాలు నన్ను అబ్బురపరిచాయి. ఈ సందేశము ఆలకించిన పిదప ఇస్లాంను గూర్చి ఇంకా తెలుసకోవాలనే కోరిక నాలో పెరిగిపోయింది. ఇందుకు నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

41 జిల్లాలకు రాష్ట్ర ప్రతినిధిగా వ్యవహరిస్తున్న బిలాల్ అలీ అనే ముస్లిం అతిథి ఇట్లనిరి. మీరిచ్చిన సందేశము ఇక్కడి ప్రజలందరిలో ప్రతిధ్వనిస్తుంది. పరస్పర ఐక్యత, ఏకాభిప్రాయము, ప్రేమానురాగము, ఆప్యాయత గల వాతావరణము ఏర్పాటు చేయుటకు ఈ సందేశము ఎంతో ముఖ్యమైనది. ఇస్లాం పట్ల గల భయభ్రాంతులను తొలిగించుటకు ఈ సందేశం చాలా దోహదపడును. మీరు సరియైన సమయములో మాకు అనేక సమస్యలకు పరిష్కారము చూపినారు. ప్రత్యేకించి రాజకీయంగా ఇక్కడి పరిస్థితులను చూసినచో వారు చేయు ప్రకటనలు, ప్రయత్నాలు ముసల్మానులకు వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొట్టుచున్నట్లు గలవు. మీరు ఇక్కడికి వచ్చి ఈ విషయాలపై ఎన్నో మంచి సూచనలను ఇచ్చినారు. ఇలాంటి వాతవరణంలో ఎంతో నేర్పుగా, ఆధారభరితమైన సందేశాన్ని అందించాను, విజ్ఞత గల ఏ వ్యక్తి కూడ దీనిని తిరస్కరించలేదు. సమాజంలో శాంతి స్థాపన ఇంత తేలికగా చేయవచ్చునని నేను మీ ద్వారానే తెలుసుకున్నాను. అదేమనగా, ముందుగా తమ తమ గృహాల నుండే దీనిని ప్రారంభించాలి, పొరుగు వారితో సత్ప్రవర్తనతో మెలగాలి. ప్రపంచము మొత్తాన్ని మార్చడానికి బదులు తమతో కలసి మెలసి ఉన్నటువంటి వ్యక్తుల మధ్య ప్రేమను పంచాలి. వారికి అవసరమైన సేవలు

అందించాలి. అప్పుడే ప్రపంచములో శాంతి సామరస్యతలు ఏర్పడును. అంతేగాకా సత్యంవైపు ఆహ్వానించమని ఇస్లాం ధర్మం బోధిస్తున్నట్లుగా, తమ నడవడికే అసలైన ఆహ్వానమని మీరు మరో సులువైన మార్గాన్ని చూపారు. బాల్టీమోర్ సమస్యలను అధిగమించేందుకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సిద్ధమైనది. సమాజములో ఒక సానుకూల పాత్రను పోషించుటకు తమ సంకల్పమును ప్రకటించిన తరుణంలో ఇదొక ఆచరించదగ్గ ఆదర్శం. అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులకు ఇలాంటి సానుకూల పాత్రను పోషించు అనుగ్రహమును కల్పించుగాక!

మష్అల్ అను మరొక అతిథురాలు ప్రెస్‌బేట్రేన్ చర్చికి చెందినవారు మంత్రి వర్యులు ఇలా తమ అభిప్రాయమును తెల్పిరి. " ఎంతో అద్భుత సందేశం ఇది. మీరు ఐక్యమత్యం, సోదరభావంపై ప్రత్యేక దృష్టిని సారించారు. భయాందోళలను తొలిగించి ప్రేమానురాగాల వైపు శ్రద్దను చూపారు. ఈ సందేశమెంతో ప్రత్యేకమైనది. మస్జిద్ నిర్మించు లక్ష్యములను గూర్చి మీరు తెలిపిన విషయములు ఆసక్తిని రేకెత్తించాయి. ఆ తరువాత పొరుగువారితో సత్ప్రవర్తనతో మెలుగడం వంటి బోధనలు నాకు క్రొత్తగా అనిపించాయి. క్రైస్తవ మతంలో బోధించినటు వంటి ప్రేమానురాగాల బోధనలే ఇస్లాం ధర్మములో గలవు. కాని మీడియా వారే ఇస్లాంను గూర్చి తప్పుగా ప్రచారం చేస్తున్నారు.

ఒక చరిత్ర కారులైన డాక్టర్ ఫాతిమ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చిరి. "అమెరికాలో ఇస్లాం" అనే ఆంశంపై నేను రిసర్చ్ చేశాను. ఈ క్రమంలోనే అమెరికాలో ఇస్లాం చరిత్రను అన్వేషించుటకు నేను చాలా కృషి చేశాను. నేను ధార్మిక పరిశీలకురాలిని కాను, నేను కేవలం ఒక చరిత్రకారురాలిని. ఈ క్రమంలోనే మీరు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ ఈ కాలంలో ఇస్లాం పునరుద్దరణ కోసం చాలా కృషి చేశారని తెలిపారు. ఇక ఈ కోణంలో కూడ నేను పరిశోధించవలసి యున్నది. ఇకపై నా పరిశోధన కేవలం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ అలైహిస్సలాతో వస్సలాం ఒక్కరే గాకుండా పునరుద్దరణకు దోహదపడిన వారి రచనలు, ఉపదేశాలు అని తెలుసుకొన్నందుకు నాకు ఆనందం కలుగుతుంది. మీ సందేశం ఎంతో అమోఘమైనది. ఇస్లాం సద్భావనను మీరు కేవలం ఇతర మతాల వరకే పరిమితం చేయకుండా ఆయా మతాల ప్రజలతో కూడ ఉత్తమముగా వ్యవహరించాలని సూచించారు. ధార్మిక, రూపురేఖల భేదభావాలు లేకుండా అందరు కలసి మెలసి మానవ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలనే మీ ఆలోచన ప్రశంసనీయమైనది. ముసల్మానులవైనందున అనుమానంతో చూస్తుంటారు. ఇలాంటి స్థితిలో ఒక ముస్లిం వ్యక్తి ఇస్లాం బోధనలను నిర్భయముగా బోధించడం ఎంతో విశిష్టతను సంతరించుకొనును.

నవంబర్ 3వ తేదిన వర్జినియాలో కూడ మస్‌జిద్ ప్రారంభోవత్సము జరిగినది. ఆ మస్‌జిద్‌కు మస్రూర్ అని నామకరణం చేయడం జరిగినది. ఇది కూడ ఒక చర్చి భవనం. దీనిని కొనుగోలు చేయడమైనది. 17.6 ఎకరాలతో కూడి యున్నది. 5 మిలియన్ డాలర్లతో ఈ ప్రాంతమును కొనుగోలు చేయడం జరిగినది. ఆపై దీని పున: నిర్మాణం కొరకు మరల 75వేల డాలర్లను ఖర్చు చేయడం జరిగింది. ఈ భవనం కూడ ఖిబ్లా దిశకు అనుకూలంగా ఉన్నది. ఈ భవన విస్తీర్ణం 22,400ల ఫీట్లు. స్త్రీ పురుషుల కోసం రెండు వేరు వేరు ప్రాంగణములు గలవు. వాటిలో 650మంది నమాజ్‌లు సలుపవచ్చును. ఇవియే గాకా కార్యాలయాల కోసం 11 గదులు గలవు. ఒక గ్రంథాలయం, ఒక సమావేశ ప్రాంగణం, ఒక వంటగది కూడ ఈ భవనంలో గలవు.

కోరి స్టోర్ట్ అనే యు.ఎస్.ఏ.రిపబ్లికన్ అభ్యర్థి ఇట్లనిరి. నేను విన్న ఉపన్యాసము ఎంతో ఆకర్షణీయమైనది, వివేకవంతమైనది. ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని అనే సందేశమును అమెరికాతో సహా ప్రపంచమంతా అతి శ్రద్ధతో వినవలెను, దానిని ఆచరించవలెను. ప్రపంచ పరిస్థితులు ఆగమ్యగోచరంగా వున్న తరుణంలో మత స్వేచ్ఛ ప్రచారము చేయవలసిన అవసరమున్నది. మీరు దేశ ప్రయోజనమునకు ఎంతో సేవ చేయుచున్నందుకు ఈ మస్‌జిద్ మాకు గర్వ కారణం.

వర్జీనియాకు చెందిన సెనేట్ అభ్యర్థి అయినటువంటి మాట్ వాటర్స్ అను అతిథుడు తన అభిప్రాయమును ఈ విధముగా తెలిపెను. నేను ప్రసంగంను విన్నాను. నేను ఆధ్యాయనం చేయుదును. ఇంటర్‌నెట్ నుండి సమాచారమును సేకరించెదను. ఇస్లాంను గూర్చి నేర్చుకొనుటకు నేను మీ మస్జిద్‌కు పదే పదే వచ్చెదను.

మరొక క్రైస్తవ అతిథుడు ఇలా తెలిపెను. నేటి పరిస్థితులకు అనుకూలముగా మీ సందేశం గలదు. ఇది చాలా అవసరం. నేను శాంతి సందేశమును విన్నాను. చాలా ప్రభావితుడినైనాను, ఆశ్చర్యపోయాను.

మరల 51వ జిల్లాకు చెందిన వర్జీనియా దేశపు ప్రతినిధి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. ఈ సందేశం ఎంతో అద్భుతమైనది. ఆకర్షించునది. ప్రత్యేకించి నేటి అమెరికా పరిస్థితులకు ఈ సందేశం ఎంతో అవసరం. ప్రేమాభిమానాలు, ఐక్యమత్యము కూడినది మీ సందేశం. తమపై ఇతరులకు ప్రాధాన్యతనిమ్ము, నిస్వార్థముగా సేవ చేయుము. నేటి రాజకీయ పరిస్థితులలో మనకు ఇలాంటి సందేశమే కావలెను. తమపై ఇతరులకు ప్రాధాన్యత నిచ్చు సందేశం చాలా గొప్పది, ఆధ్యాత్మికతో కూడుకున్నది. తమ పొరుగు వారిని పట్టించుకోవడం, ఇతరులకు సౌకర్యాలు కల్పించడం వంటివి చాలా గొప్ప విషయాలు. ఇలాంటి సందర్భాలలో సాధారణముగా వ్యక్తులు గర్వమును ప్రదర్శించెదరు. కాని మీరు మాత్రం ఇతరులకు ప్రాధాన్యతనిమ్మని బోధించారు.

ఒక అతిథి ఎలెక్స్ కేసే ఇట్లనిరి. నేను చాలా ప్రభావితుడినైనాను. నేను హెూలో కాస్ట్ సర్వేయర్‌ను అయినందున నేను ఎంతో ఉద్వేగమునకు గురి అయ్యాను. మీ సందేశము ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఒక్కొక్క అక్షరము నా ఆత్మను సైతం ప్రభావితం చేసింది. మీ ప్రసంగం ఎంతో విజ్ఞతభరితమైనది. విద్వేషముతో మనం పోరాడలేము. ఈ విద్వేషాలను అంతమొందించుటకు ఒకే ఒక మార్గం గలదు. అదేమనగా ప్రేమను విస్తరింపజేయుటకు మనం జిహాద్ చేయవలెను. ద్వేషాన్ని ప్రేమతో అంతమొందించవలెను. ఈ ప్రేమను అన్ని ధర్మాల వారిలో ఏర్పర్చుటకు ప్రయత్నించవలెను. ఇలాంటి ప్రేమానురాగాల ఎన్నో ఉదాహరణలు మన సమాజంలో కనిపిస్తుంటాయి. అందుకు అతి పెద్ద నిదర్శం ఈ రోజు ఇక్కడ మీరు చేపట్టుచున్న ఈ కార్యక్రమం. కాని నేడు మీడియా విధానంను చూసినచో కొందరు వ్యక్తులు చేయు కార్యకలాపాలను పదే పదే చూపి త్రప్పు ద్రోవ పట్టిస్తుంది. కావున మనము దానిని ప్రక్కకు పెట్టి పరస్పరం ప్రేమానురాగాలను పంచుకొనుటకు ప్రయత్నించాలి. " వీరు ఎంతో ఉద్వేగం గలవారు. కార్యక్రమం తరువాత వారు నన్ను కలిసినప్పుడు ముందుగా కొంత ఉద్వేగమునకు లోనైనప్పటికి ఆ తరువాత మీ సందేశం నన్ను ఎంతగానో ప్రభావితం చేసిందని రోదించసాగెను.

న్యూజెర్సీలో సర్జికల్ కో ఆర్డినేటర్ విధులు నిర్వహిస్తున్న మరొక మహిళ అతిథురాలు షనీన్ గారిట్లనిరి. దుష్టులైన కొందరి చర్యల వలన ఆ మతమును మొత్తానికే నిందించుట ఒక దౌర్జన్యమనబడునని ఇస్లాం అందమైన బోధనల గురించి నేను కూడ అభిప్రాయపడుచున్నాను. మా అమెరికాలో ప్రతి రోజు ఏదో ఒక దుర్ఘటణ జరుగుతూనే ఉంటుంది. అందుకని వారి ధర్మము మొత్తమును తప్పు పట్టడం సమంజసం కాదు.

గత 40 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మరొక మహిళ అధికారి ఇట్లనిరి. ఈ ప్రసంగం ప్రపంచమంతటికి ఒక సందేశం. ఇందులో ప్రేమానురాగాలు, శాంతి సామరస్యాలు, అభిమానం, ఇతరుల హక్కులను గూర్చిన ప్రస్తావన గలదు. ఇక్కడ వివిధ రూపు రేఖలకు చెందిన 4 లక్షల60వేల మంది జీవిస్తున్నారు. నేటి ప్రసంగంలో అత్యంత ప్రాధాన్యమైన అంశం పొరుగు వారితో సత్ప్రవర్తనతో మెలుగడం.

పి, ఎచ్.డి పూర్తి చేసి క్రిమియాలజిస్ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళ అతిథురాలు డాక్టర్ కింబ్రేలే గారు ఇట్లనిరి. " నేటి ప్రసంగంలో సామరస్యత, సమన్యాయమును గూర్చి ఎంతో నిగూఢమైన సందేశమును ఆలకించు భాగ్యము లభించినది. ఎలాంటి భేదభావం లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉండుటకు ప్రయత్నించవలెను. నేటి ప్రసంగంలో ఇస్లాం వాస్తవికతను మీరు మా ముందుంచారు. దాని సారాంశము శాంతి, సామరస్యత, సమన్యాయం, సమానత్వంను నెలకొల్పడం." ఆ తరువాత వారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ ఉద్వేగంనకు లోనయ్యారు. నేడు దౌర్జన్యం, దుష్టత్వమును ప్రదర్శించు ప్రజలు, ధర్మము పేరుతో మన సమాజంలో అల్లరులు, అరాచకాలకు తెరతీస్తున్నారు. వాస్తవానికి వారికి ధర్మానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించినచో ఎంత బాగుండును? అని కన్నీటి పర్వంతమయ్యారు.

లోరీన్ అను ఒక మహిళ అతిథురాలు తమ అభిప్రాయములను వెల్లడించుచు ఇట్లనిరి. నేను గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతములోనే ఉంటున్నాను. మారుతున్న ఇక్కడి పరిస్థితులను కూడ ఎప్పటికప్పుడు పరిశీలించుచున్నాను. కొన్ని రోజుల క్రింద జరిగిన కాల్పులు ఎంతో బాధను కల్గిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ప్రేమానురాగాలతో కూడిన ఈ సందేశం ఎంతో వైభవోపేతంగా నిలిచింది. నన్ను ఇక్కడికి ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషము కలుగుచున్నది. ఇక్కడికి వచ్చినందుకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ గురించి నాకు ఎంతో తెలిసినది. ఈ ప్రాంతములో మస్‌జిద్ నిర్మాణం అనేది అందాన్ని రెట్టింపు చేయునది. ఇది శాంతికి నియమైనందున దీనితో నాకెలాంటి ప్రమాదము లేదు. నేను ముస్లింను కాను. అయినా కూడ నన్ను ఈ మస్జిద్‌కు అహ్వానించడం జరిగింది. కావున నేను వచ్చాను. మన సమాజానికి ఇలాంటి ఆదర్శమే అవసరం. ఇకపై కూడ మీరు ఇక్కడ అనేక ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, వాటిలో కూడ ఇతర ధర్మాల వారిని ఆహ్వానిస్తారని నేను ఆశిస్తు ముగిస్తున్నాను.

ఈ మస్‌జిదుల ప్రారంభోవత్సముతో పాటు గోయిటెమాలాలో హ్యుమేనిటి ఫస్ట్ ద్వారా నిర్మించబడిన ఒక ఆసుపత్రిని ప్రారంభించామని చాలా మందికి తెలుసు. ఆ ప్రాంతీయులకు కూడ రాజకీయ నాయకులతో పరిచయం గలదు. అక్కడి ఒక మెంబర్ ఆఫ్ కాంగ్రేస్ పార్లమెంట్ సభ్యురాలు యు.కే జల్సాకు కూడ రెండు సార్లు వచ్చారు. వారు నన్ను స్వాగతించుటకు విమానశ్రయంనకు కూడ వచ్చారు. వారు ఆసుపత్రిని గూర్చి చాలా మంచి అభిప్రాయములు వెల్లడించిరి. అదే విధముగా జమాఅత్ మా దేశములో ఆసుపత్రి నిర్మించి, కమ్యునిటీలలో ప్రేమానురాగము, ఐక్యత కలిగించుటకు కృషి చేయుచున్నందున జమాఅత్‌నకు కృతజ్ఞతలు తెలిపిరి.

వైస్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ పీరాగోయెకు చెందినా రాబర్ట్ కీను గారు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొని ఇట్లనిరి. ఇదొక గొప్ప వేడుక. ఒకే జమాఅత్‌కు చెందిన సభ్యులు కలిసి దీనిని పూర్తి చేసినందుకు నేను ఆశ్చర్యానికి లోనైనాను. నిరుపేదలకు సహకరించుటకు, మానవుల పట్ల ప్రేమను ఆచరణాత్మక ప్రదర్శించిన విధానం ఇది. మానవ సమాజం ఈ ప్రేమ మార్గమును ఎంచుకున్నచో ప్రపంచములో శాంతి ఏర్పడును. ఇస్లాం ధర్మమును, సమాజంను అతి సమీపంగా చూచునట్టి గొప్ప అవకాశం నాకు కల్గింది. జమాఅత్ అహ్మదియ్యను గూర్చి నాలో కల్గిన ఎన్నో ప్రశ్నలకు ఇక్కడ సమాధానం దొరికింది. కొన్ని సంవత్సరాల క్రితం నుండే అహ్మదియ్య జమాఅత్ పీరాగోయెలో స్థిరపడింది. వారి ఆహ్వానం మేరకే నేను పీరాగోయె నుండి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనుటకు ఇక్కడి వచ్చాను.

గోయిటే మాలన్‌కు చెందిన డాక్టర్ డియాన గారిట్లు తెల్పిరి. ఈ ప్రసంగంలో నిరుపేదలకు సహాయం అందించమని సందేశం అందించడం జరిగింది. కావున నేను కూడ ఇందుకు అనుగుణముగా నడుచుకుంటాను. నిరుపేదలకు సహాకరిచడని ధర్మం తెలుపుతుందనే విషయాన్ని ఖలీఫా గారు తమ ప్రసంగంలో తెల్పినారు. ఇందుకు దేవునికి కృతజ్ఞతలు.

గోయిటెమాలాలోని ఒక పత్రికాకారుడు ఇట్లనిరి. మతములో నిర్బంధము లేదు, పరస్పరం ఒకరు మరొకరికి సహకరించుకోవలననే విషయము అన్నిటికంటే ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈ సందేశమే ఇమామ్ జమాఅత్ మాకు అందించారు. మనమందరము సమాన హక్కులు కలిగివున్నాము, ప్రతి మానవుడు ప్రామాణిక జీవితము గడపాలని కూడ సందేశమందించారు.

ఎల్ పీర్ యుదీకోకు చెందిన పత్రికకారుడు ఫర్నాండో ఫెనితా గారిట్లు తెల్పిరి. మీరు ప్రసంగించిన ప్రసంగం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. మిమ్ము కలువడం వలన ఎంతో ప్రయోజనం చేకూరింది. నాసిర్ ప్రాజక్ట్ అనేది ఎంతో గొప్ప ప్రాజక్ట్ అని నేను సవినయముగా తెల్పుచున్నాను. అంతేగాకా మాకు ఇలాంటి మరికొన్ని ప్రాజక్ట్‌లు కూడ కావాలని ఆశిస్తున్నాము.


మరొక బ్యాంక్ మేనజర్ ఇట్లనిరి. ఎంతో అందమైన, సులభముగా అర్థం చేసుకోగలిగిన సందేశం ఇది. మానవసేవ చేయడం అందరి బాధ్యత అని ముస్లిం సమాజం తరుపున పిలుపునివ్వడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్య సిద్ధాంతాలను గూర్చి నేడు తెలుసుకోగలగడం ఎంతో అదృష్టం, ఇకపై కూడ మరిన్ని విషయాలు తెలుసుకొనుటకు ప్రయత్నించెదను.

గోయిటె మాలాలో రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ స్పేనిష్ సంచిక కూడ ప్రారంభించడం జరిగింది. అమెరికా, తాథేని అమెరికా, సెంట్రల్ అమెరికా మొదలగు ప్రాంతాలలో సుమారు 400 మిలియన్ ప్రజలు స్పెయిన్ భాషలో మాట్లాడుతుంటారు. స్పెయిన్ ప్రజల పట్ల మనకు ఆసక్తి కల్గినప్పుడు గోయిటెమాలాకు చెందిన ఒక మన అహ్మదీయ విధేయుడు, వీరు గోయిటేమాలాలోనే ప్రథమ అహ్మదీయులు డేవిడ్ గారు, “స్పెయిన్‌లో ఇస్లాంను వ్యాపింపజేయాలని మీరు ఆసక్తిని కనబర్చుతున్నారు. కాని అక్కడి జనాభా కేవలం 40 మిలియన్లు మాత్రమే. అదే మా దేశ ప్రజల సంఖ్య 400 మిలియన్లు, అయినను మీరు మావైపు ఎలాంటి శ్రద్ధను చూపడం లేదు” అని విన్నవించారు. వారి విన్నపం తరువాత ఆయా దేశాలలో క్రమంగా ప్రచార కేంద్రాలను ప్రారంభించుట వైపు దృష్టి సారించాము. జామిఅ విద్యార్థులను కూడ ఆయా దేశాలకు పంపడం జరుగుతుంది. అల్లాహ్ తఆలా కృపానుసారము అక్కడ నెమ్మది నెమ్మదిగా జమాఅత్‌లు ఏర్పడుచున్నాయి. మొత్తానికి అక్కడ కూడ స్పెయినీస్ భాషలో రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ సంచికను ప్రారంభించడం జరిగింది.

ఇవి పరుల అభిప్రాయాలు. ఇరుగు పొరుగు దేశాల అహ్మదీయులు కూడ గోయిటెమాలలో పాల్గొనిరి. వర్తమాన ఖలీఫాను మొదటి సారి కలసిన వారి మనోభావాలతో కూడిన అభిప్రాయములు వెల్లడించిరి. ఖిలాఫత్ పట్ల అభిమానము వారి కనులు, హృదయముల నుండి స్పష్టముగా వెలువడుచుండెను.

మెక్సీకో నుండి వచ్చిన ఒక నూతన అహ్మదీ మహిళ అతిథురాలు లాయిరహ్ మాల్దె గారు నా పర్యటనకు కొన్ని రోజుల ముందే బైఅత్ చేసిరి. వారిట్లనిరి. ఈ గోయిటెమాలకు వచ్చిన తరువాత దేవుడు కోరుకున్నచోటనే నేను ఉన్నాను అనే భావన నా మనస్సులో గట్టి ఏర్పడింది. నేను ఆధ్యాత్మికంగా, భావాలపరంగా ఎంతో మనశ్శాంతి, సుఖమును పొందుచున్నానని అనుటలో ఎలాంటి సందేహం లేదు. ఇతర దేశాల అహ్మదీ సోదరులు, సోదరీమణులను కలిసినందుకు విశ్వాసము తాజాదనము పొందెను. అన్నిటి కంటే పెద్ద విషయమేమనగా వర్తమాన ఖలీఫా గారి ఆధ్వర్యంలో నమాజులు చదివినందుకు అల్లాహ్ తఆలా, అహ్మదియ్యత్ పట్ల నాలో విశ్వాసము ఎంతో పెరిగినది. ఈ మార్గములో స్థిరంగా వుండాలని నేను ఆశించుచున్నాను. అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక!

మరల మెక్సీకో నుండి క్రొత్తగా బైఅత్ చేసిన ఈవన్ ఫ్రాన్సిస్కో గారిట్లనిరి. మేము వర్తమాన ఖలీఫా గారి హస్తములపై బైఅత్ చేశాము. అక్కడి మస్జిద్‌లో బైఅత్ కార్యక్రమము కూడ జరిగింది. ఆ వేడుకలోని ఒక్కొక్క క్షణమును పదాలలో వర్ణించలేము. ఆ సమయంలో నా శరీరమంతా వేడిక్కిపోయినట్లుగా నేను అనుభూతిని పొందాను. నాకు చెమటలు పట్టినవి, నా శరీరములో ఒక విద్యుత్తు ప్రవహించుచున్నట్లు, దాని ప్రవాహంతో నా



పాపములన్నిటిని తీసుకెళ్లినట్లు కూడ అనుభూతిని పొందాను.మాకు ఖిలాఫత్ ప్రసాదించినందుకు అల్లాహ్ తఆలాకు లక్షలాది కృతజ్ఞతలు. మంచి వైపు ప్రయానించుటకు ఇది మొదటి అడుగు, ఇది నాలో ఒక మార్పు సృష్టించునని నాదొక విశ్వాసం.

మెక్సీకో నుండి మరల వచ్చినటు వంటి ఒక నూతన అహ్మదీయులు మిగల్ ఆంజెల్ గారిట్లనిరి. వాస్తవమేమనగా ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌లో ఎలాంటి భేదాభావాలు లేవు. మమ్ములను వేరు చేయుటకు ఎలాంటి అడ్డుగీత కూడ ఎక్కడ లేదు. మనమందరం సోదరులం. ఒకవేళ ఏదేని వ్యత్యాసం ఉన్నచో అదే భాష పరమైనదే, అంతేగాని మనమందరం సోదరులం. వర్తమాన ఖలీఫా ఆధ్వర్యంలో నమాజ్ సల్పునప్పుడు కూడ మనం 10 నుండి 15 దేశాలకు చెందిన వారమైనప్పటికి మనలో ఐక్యత గలదు. అందరము ఒకే ఖలీఫా గారి ఆధ్వర్యంలో నమాజ్ సల్పుచున్నాము.

మరల వసీంతే బ్రెవోనీస్ గారిట్లు తెల్పిరి. నేను మక్సీకో పట్టణానికి చెందిన జమాఅత్ సభ్యుడిని. గోయిటేమాలా వెళ్ళుటకు అనుమతి లభించినదని తెలియగానే నేను చాలా సంతోషించాను. పైగా అక్కడ ఖలీఫాను కలుసుకునే అవకాశం లభిస్తుందని తెలియగానే నా ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. నేను కొంత కాలం క్రిందటే మెక్సీకోలో బైఅత్ చేశాను. కాని ఖలీఫా గారి హస్తములపై బైఅత్ చేయుటను నేను నా జీవితంలో ఎన్నడు మరవలేను, ఆ భావనను పదాలలో వర్ణించలేను. నేను నా కన్నీటి తూడుచు కుంటూ నా జీవితంలో ఇదొక మరుపురాని అనుభూతి అని ప్రకటిస్తున్నాను.

మరల హెందూరస్ దేశం నుండి వచ్చినటు వంటి ఒక నూతన అహ్మదీ అతిథురాలు రోజా డాల్మీ గారిట్లనిరి. మొదటిసారిగా నేను నా దేశం నుండి బయటికి వచ్చు అవకాశంను పొందాను. పైగా చాలా దూరపు ప్రయాణంను కొనసాగించాను. మాకు హెందూరస్ నుండి గోయిటేమాలకు రావడానికి 16 గంటల సమయం పట్టింది. ప్రయాణంలో మాకు అనేక ఇబ్బందులు ఎదురైనాయి. కాని మేము జమాఅత్ మస్జిద్‌ను మరియు ఖలీఫా గారిని చూడగానే మా ప్రయాణపు అలసటంత క్షణాలలో మాయమైపోయినది. ఆ తరువాత అతి ప్రియమైన, మంచి వ్యక్తిత్వం గల జమాఅత్ సోదర సోదరీమణులను కలుసుకొన్నాము. వారందరు ఒకే కుటుంబ సభ్యుల వలే మాతో వ్యవహరించారు. అమెరికా నుండి వచ్చిన మరొక అహ్మదీ అతిథురాలు ఇట్లనిరి. వారు నన్ను తమ కూతురుగా చూసుకున్నారు. ఈ ప్రయాణంలో అత్యంత అరుదైన ఘట్టం వర్తమాన ఖలీఫా గారిని కలుసుకోవడం. స్వతహగా నేను ఏమి మాట్లాడలేదు. ఎందుకనగా మేము మరొక అద్భుత ప్రపంచంలో ఉన్నామనే అనుభూతిని పొందుచున్నాము. అక్కడే కూర్చొని ఆ దృశ్యాన్ని చూస్తు ఉండాలని, ఖలీఫా గారి సంభాషణలను వినాలనే కుతూహలం పెరుగుతూ పోయింది. అభివర్ణించలేని అనుభూతి అది. ఈ ప్రయణంలో జమాఅత్‌ను గూర్చి పరిజ్ఞానంలో నాకు మరికొంత అవగాహన పెరిగింది. అంతేగాకా మాకు అక్కడ నజం చదువే అవకాశం కూడ లభించింది.

మరల హెందూరస్‌కు చెందిన ఎడివిన్ అర్మాండో గారిట్లనిరి. వర్తమాన ఖలీఫా గారిని కలుసుకొను అదృష్టంను పొందడమే ఈ ప్రయాణపు విశిష్టత. నేను చాలా ప్రశ్నలు అడిగాను, వాటన్నిటికి నాకు సమాధానాలు దొరికాయి.

మరల ఎక్వడోర్ నుండి విచ్చేసిన ఒక నూతన అహ్మది ఇట్లనిరి. వర్తమాన ఖలీఫా రావడం వలన నాకొక అరుదైన నిధి లభించినది. ఆధ్యాత్మికత, శాంతి, ఆనందము, సంతోషకరమైన భావాలు నన్ను సంతరించుకున్నవి. నాకు చాలా తృప్తి కలిగినది. బైఅత్ సందర్భమున వారు తమ పవిత్ర హస్తమును నా చెయ్యిపై పెట్టుట నాకెన్నడు లభించని సత్కారమిది.

ఎక్వడోర్ నుండే వచ్చిన ఒక మహిళ సభ్యురాలు, వీరు గత సంవత్సరమే బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు ఇట్లనిరి. గోయిటెమాలాకు ప్రయాణించడం నాకు నా కుమారుడికి ఎంతో ఎంతో ఆనందాన్ని కలుగజేసింది. మొదటిసారి వర్తమాన ఖలీఫాను కలుసుకోవడం ఎంతో గొప్ప అనుభూతినిచ్చింది. పైగా మాలో ఓర్పు, వినయం, అభిమానపు అనుభూతులు కూడ కలిగాయి. పరిచయ సమయంలో నా కుమారుడు ఖలీఫతుల్ మసీహ్‌ని ఆలింగనం చేసుకోవడం నాకు పట్టలేని ఆనందాన్ని కల్గించింది. దానిని మేమొక శుభముగా, అదృష్టముగా భావిస్తున్నాము. ఎక్వడోర్ తిరిగి వెళ్ళడం నిజానికి మాకు బాధను కల్గించును. ఎందుకనగా మాకు అహ్మదీ సోదర సోదరీమణులు, ఖలీఫ గారు పదే పదే గుర్తుకు వచ్చెదరు. మరల కలుసుకుంటామనే ఆకాంక్షతో వెళ్ళుచున్నాము.

అనంతరం గోయిటెమాలాలోని ఒక నూతన అహ్మది సులెమాన్ రోదో గారిట్లనిరి. వర్తమాన ఖలీఫా గోయిటె మాలా రావడం మా కొరకు ఒక గొప్ప అదృష్టము. వారిక్కడికి రావడం మా జమాఅత్‌పై అల్లాహ్ తఆలా కురిపించిన శుభం. వారు గోయిటెమాలా వస్తున్నారని మాకు తెలిసినప్పుడు మా సంతోషానికి అవదుల్లేకుండా పోయాయి. నాలో ఒక రకమైన ఆధ్యాత్మిక దృఢత్వము ఏర్పడడం మొదలయ్యెను. ఇప్పుడు నేను నాలో చాలా మార్పు చూస్తున్నానడంలో ఎలాంటి అనుమానం లేదు.

మరల గోయిటెమాలాకు చెందిన మరొక నూతన అహ్మదీయురాలు లీజా పింతో గారిట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్ గోయిటెమాలకు వచ్చినందుకు నేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేను ఈ అవకాశంను ఒక గొప్ప గౌరవంగా, అదృష్టముగా భావిస్తున్నాను. నాకొక అద్భుతమైన అనుభవం లభించింది. నా హృదయం ఆనందంతో నిండిపోయింది.

గోయిటెమాలాకు చెందిన మరొకరు డోమింగో తివల్ గారిట్లనిరి. నేను కాబున్ జమాఅత్‌కు చెందినవాడిని. ఖలీఫా గారు ఇక్కడికి రావడం వలన నేను నా ఆధ్యాత్మికత, నావిశ్వాసం ఉత్సాహంతో పొంగిపోవడంను అనుభూతి చెందుతున్నాను. ఖలీఫా గారితో కొన్ని రోజులు గడుపు అవకాశం లభించినందుకు నేను అదృష్టముగా భావిస్తున్నాను. వీరు బైఅత్ చేసి కొంత కాలమే అయినను నాతో ఎంతో ఉద్వేగభరితంగా ఇట్లనిరి. మా ప్రాంతములో చాలా పేదలున్నారు. చాలా దూరమైన ప్రాంతము. రహాదారులు కూడ సరిగ్గా లేవు. నా జాతి ప్రజలు కూడ అహ్మది ముస్లిములగుటకు దుఆ చేయగలరు. నాకందిన అల్లాహ్ తఆలా శుభములు నా జాతి ప్రజలకు కూడ అందుగాక! దుఆ కొరకు వారెంతో గద్గధ స్వరముతో ఈ మనవి చేశారు. అక్కడ కూడ జమాఅతులు ఏర్పాటగుగాక!

మరల గోయిటే మాలాకు చెందిన మర్తెజా తీవిల్ గారిట్లనిరి. గతంలో నేను ఖలీఫాను కేవలం ఫోటోలలో చూచే దానిని, నేడు సమీపం నుండి చూచు అదృష్టంను, వారి సమీపంలో కూర్చొను భాగ్యమును పొందుచున్నాను. నేను నాలో ఒక పరివర్తనపు అనుభూతిని పొందుచున్నాను.

మరల క్లౌడియా గారిట్లనిరి. నేను చాలా సంతోషంగా ఉన్నాను. నన్ను నేను అదృష్టవంతురాలిగా భావిస్తున్నాను. నాపై అల్లాహ్ తాలా అనుగ్రహంను కురిపించాడు. నా అనుభూతులను తెలియపర్చడానికి నాకు పదాలు దొరకడం లేదు. నా విశ్వాసం, వినమ్రత పెంపొందుటకు దుఆ చేయగలరని మీతో విన్నవించు కుంటున్నాను.

మరల మెక్సికోకు చెందిన చియాపస్ నుండి విచ్చేసిన ఖదీజ గారిట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్‌ని కలుసుకునే అవకాశం లభించినందుకు నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మా ప్రశ్నలకు సమాధానాలు దొరికాయి. ఇస్లాం పట్ల నా అభిమానం పెరిగింది. బైఅత్ చేయడం వలన నా విశ్వాసం తాజాదనమును పొందింది.

| హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

మరియు మా చియాపస్ జమాఅత్ సభ్యులందరి విశ్వాసం, విజ్ఞానం పెరుగుటకు దుఆ చేయగలరని ఈ సందర్భముగా విన్నవించు కుంటున్నాను.

యాస్మిన్ గోమేజ్ గారిట్లు తెల్పిరి. ఎంతో మరుపురాని అద్భుత క్షణాలు. మరిచిపోలేని అనుభూతి. నాలో కలిగే ఉద్వేగం వలన ఆనందభాష్పాలు కారాయి. ఖలీఫాతో జరిగిన భేటి తరువాత నా జీవితంలో ఒక మార్పు కలుగుతుందని నేను ఆశిస్తున్నాను.

మెక్సికోకు చెందిన నూతన అహ్మది మిత్రులు జీసెస్ గారిట్లనిరి. జమాఅత్‌తో సంబంధము ఏర్పడుట ఒక పెద్ద వరము. అల్లాహ్ తఆలా నా దుఆలను ఆమోదించుట నా అదృష్టము. నేను అంధకారములో వుండగా అల్లాహ్ తఆలా నన్ను, నా కుటుంబాన్ని జ్యోతి వైపు తీసుకొచ్చెను. నా జీవితములో మార్పు కలుగుటకు నాకొక అవకాశమును కల్పించెను. ప్రార్థనల గురించి నేను కొన్ని ప్రశ్నలు అడుగగా వాటన్నింటికి సంతృప్తినిచ్చు సమాధానములు లభించాయి.

లైలా లతీఫ్ గారిట్లనిరి. ఖలీఫాను గతంలో కేవలం టీవిలో మాత్రమే చూసేదానిని. కాని నేడు ప్రత్యక్షముగా చూచు భాగ్యము లభించింది. ఫలితముగా నా భావాలు, ఆలోచనలే పూర్తిగా మారిపోయాయి.

పనామా నుండి హిలియో డోరో గారు భార్య పిల్లలతో వచ్చారు, వారిట్లనిరి. ఖలీఫా గారిని కలుసుకున్న రోజు నిజానికి మాకు ఎంతో అదృష్టమైన రోజు. ఆ రోజును గూర్చి మేము పదాలలో తెలుపలేక పోవుచున్నాము. డోరో గారు ఎంతో అభిమానాన్ని, వినమ్రతను వ్యక్తపర్చారు.

బెలీజ్ నుండి ఒక బృందం వచ్చింది. వారిలో నుండి గోల్డా మార్టిన్ గారిట్లనిరి. ఇదెంతో మనోరంజకమైన, శుభప్రదమైన అద్భుత క్షణం. నేను చాలా ఉద్వేగమునకు గురైనాను. నా ఈ ప్రయాణం నాకు ఎల్లప్పుడు గుర్తుండును.

మరల ఆ బృంద సభ్యులలో నికోల్ అవిలేజ్ గారిట్లు తెల్పిరి. ఎంతో భావోద్వేగపూరిత కలయిక ఇది. యు.కే వార్షిక సభకు రావాలని ఖలీఫా గారు నన్ను ఆహ్వానించిరి. అందుకు నాకు చాలా ఆనందం కల్గింది. మరో సభ్యురాలు ఫ్లోరెంటినా గారిట్లనిరి. ఇదెంతో ఆనందకరమైన రోజు. మరల 13,14 సం॥ల ఒక బాలిక ఇట్లనెను. పశ్చత్తాపానికి గురయ్యే విషయము ఏదియును వర్తమాన ఖలీఫా ఎదుట మాట్లాడకూడదని ముందు నాకు భయముండెను. అయినను భేటి చాలా మంచిగా జరిగెను. ఆ బాలికలలో ఖిలాఫత్ పట్ల గౌరవము, మర్యాద చాలా వున్నది. ఆ బాలికలు " హై దస్తే ఖిబ్ల నుమ " పద్యంను కూడ చదివి వినిపించారు.

ఇదే విధంగా ఇంకా విభిన్న దేశముల నుండి వచ్చిన చాలా మంది స్త్రీ, పురుషులున్నారు. వారందరు ఎంతో విధేయత, విశ్వసనీయతను చూపిరి. అల్లాహ్ తఆలా అందరి విధేయత, విశ్వసనీయతను పెంచుగాక!, వారిని నిజమైన అహ్మదీయులుగా చేయుగాక!

అమెరికా మీడియా కవరేజి: అల్లాహ్ తాలా కృప వలన అమెరికా మీడియా బృందం చాలా బాగా పని చేసింది. వారికి అనేక మీడియా సంస్థల వారితో మంచి సంబంధాలు గలవు. ఆ బృందంలో కొన్ని మార్పులు చేయడం జరిగింది. గతంలో ఉన్న బృందం కూడ చాలా బాగా పని చేసింది. అమెరికాలో టి.వి. ద్వారా మొత్తం 28 లక్షల 69 వేల కంటే అధిక జనాభాకు జమాఅత్ సందేశ మందించబడెను. రేడియో కార్యక్రమాల ద్వారా మొత్తం 53 లక్షల 98 వేల కంటే ఎక్కువ మందికి జమాఅత్ సందేశ మందించబడెను. డిజిటల్ ఫోరమ్ వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా మత్తం 20 లక్షల మంది వరకు సందేశమందెను. పత్రికలలో 45 వ్యాసములు ముద్రించబడెను. ఆయా ప్రముఖ పత్రికలు ఇలా గలవు. దా బాల్టిమోర్ సన్, దా ఫిలాడెల్ఫియ ఇంక్వేరర్, రిలీజియన్ న్యూస్ సర్వీస్, హ్యూస్టన్ క్లోర్నికల్ మొ॥నవి. వీటిద్వారా సుమారుగా 10 మిలియన్ల కంటే అధిక ప్రజలకు సందేశమందెను.

గోయిటేమాలాలో కూడ మీడియా ప్రసరాలు చాలా బాగా కొనసాగాయి. గోయిటేమాలా యొక్క జాతీయ పత్రిక ప్రెన్సా లిబ్రీ అక్టోబర్ మాసంలో దాని మొదటి పేజిలో నాసిర్ ఆసుపత్రిని గూర్చి ఫోటోతో సహా ప్రచురిస్తూ ప్రారంభోత్సవంను గూర్చి పూర్తి వివరముగా ప్రచురించారు. ఈ పత్రిక ప్రతి రోజు ఒక లక్ష ముప్పైవేల సంఖ్యలో ప్రచురించబడుతుంది. సుమారు దీనిని నాలుగు లక్షల మంది చదువుతుంటారు. అదే విధముగా మరో జాతీయ పత్రికలో నాసిర్ ఆసుపత్రిని గూర్చి ఒక వ్యాసంను ప్రచురించడం జరిగింది. ఎల్ పిరియోడికో అనే జాతీయ పత్రిక నాసిర్ ఆసుపత్రిని గూర్చి ఒక నివేదికను ప్రచురించారు. అదే విధముగా గోయిటే మాలాకు చెందిన మరో టీ.వి చానల్ నా గురించి ప్రచారం చేస్తు, ఆసుపత్రిని గూర్చి ఒక డాక్యుమెంటిరిని ప్రసారం చేయడం జరిగింది. జాతీయ రేడియో చానల్స్‌లో కూడ ప్రసారాలు కొనసాగించడం జరిగింది. ఈ విధముగా చూసినచో ఒక అంచనా ప్రకారము లాతీనీ అమెరికాలోని వివిధ దేశముల ప్రింట్ మీడియా, వివిధ పత్రికలు, టెలివిజన్ ఛానళ్ళ ద్వారా సుమారు 32 మిలియన్ల ప్రజలకు నాసిర్ అసుపత్రి ప్రారంభోవత్స వార్తల ద్వారా ఇస్లాం సందేశమందెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటన అన్ని విధాలా శుభదాయకము, సఫలముగా కొనసాగెను. భవిష్యత్తులో కూడ దీని సత్ఫలితములను అల్లాహ్ తఆలా వెల్లడించుగాక!

నమాజ్‌ల తరువాత బుకీనా ఫాసూకు చెందిన గౌ॥ తావాదుగో ఇస్మాయిల్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదువించెదను. నవంబర్ 14న ఫజర్ నమాజ్ తరువాత ఇంటి నుండి బయటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో క్రింద పడిపోయారు. వెంటనే సమీపంలో గల ఆసుపత్రికి తీసుకవెళ్ళిన కూడ ప్రాణాలను కాపాడలేక పోయారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

వీరు 1964వ సం॥లో జన్మించారు. 1994లో వీరు అహ్మదీయత్‌ను స్వీకరించిరి. మిషన్ హౌస్‌కు సమీపంలో ఉండాలని ఎల్లప్పుడు ప్రయత్నించేవారు. మన మిషన్ హౌస్‌ను వేరొకచోటుకు మార్చినప్పుడు వీరు దానికి సమీపంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని ఉండేవారు. అజాన్ ఇచ్చుటకై ముందే మస్జిద్‌కు వెళ్ళేవారు. జల్సా సాలానలో అందరిని తహజ్జుద్ నమాజ్ కొరకు మేల్కొపుటలో ముందుండేవారు. ఎంతో స్పష్టమైన గొంతుతో అజాన్ ఇచ్చేవారు. మరి కొందరు వారిని సయ్యదినా బిలాల్ అని పిలిచేవారు. ప్రతి సంవత్సరము రమజాన్ మాసంలో ఏతికాఫ్ కూర్చునేవారు. నమాజ్‌లు క్రమం తప్పకుండా నిబంధనలతో సలుపేవారు. ఇతరులకు కూడ శ్రద్ధ కల్గించేవారు. సమీపంలో జమాఅత్ హాస్టల్ గలదు. ఫజర్ నమాజ్ కన్న ముందే వచ్చి వారిని నమాజ్ కొరకు మేల్కొపేవారు. అజాన్ ఇచ్చేవారు, మస్జిద్‌ను శుభ్రముగా ఉంచేవారు. లాహోర్‌లో మస్జిద్‌పై దాడి జరిగిన విషయం మరియు అమరుల ప్రస్తావన వినగానే ఎంతో ఆవేదనకు గురైనారు. నేనెందుకు అమరుడిని కాలేదని రోదించారు. జమాఅత్ పనులలో ఎల్లప్పుడు ముందుండే వారు. 2004లో నేను అక్కడికి పర్యటణకు వెళ్ళినప్పుడు సెక్యూరిటిలో ముందుండేవారు. ఒకసారి నేను ఒక వేదుకలో ప్రసంగిస్తుండగా వారు స్పృహ తప్పి పడిపోయారు. బహుశా సరిగా భోజనం చేసి ఉండకపోవచ్చును. మొత్తానికి అక్కడ పడిపోయిన వ్యక్తిని నేనే అని పదే పదే లేఖలలో వ్రాసేవారు. ఎంతో వినమ్రత కూడిన, ఖిలాఫత్ పట్ల వీరాభిమనం గల గొప్ప వ్యక్తిత్వం గలవారు. వృత్తి పరంగా అడవిలో సెక్యూరిటి గార్డుగా పని చేసేవారు. వారిని సమాధి చేయునప్పుడు వారి ఉన్నత అధికారి ఒకరు వారిని, వారి పనిని ఎంతగానో ప్రశంసిస్తూ "ఇస్మాయిల్ గారు ఎంతో విధేయత గలవారు, విశ్వాస పాత్రుడు, చిరునవ్వు ముఖం గలవాడని" కితాబునిచ్చారు. తన బాధ్యతను ఎంతో ఉన్నతముగా నిర్వర్తించేవారు. అల్లాహ్ తాలా కృపానుసారం వారు వసియ్యత్ చేశారు.

వారి జ్ఞాపకార్థం వారి మొదటి భార్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె గలరు, రెండవ భార్యకు రెండు నెలల పాప గలదు. అల్లాహ్ తాలా వీరి స్థాయిని పెంచుగాక!, వీరి పట్ల క్షమాగుణంతో వ్యవహరించును గాక!, వారి సంతానాన్ని ఎల్లప్పుడు కాపాడును గాక!. (ఆమీన్).

# జుమా ప్రసంగము

నేటి నుండి నేను బద్రి అనుచరుల ప్రస్తావన మరల మొదలు పెట్టుచున్నాను. మొదటగా ప్రస్తావించబడే అనుచరుని పేరు హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్. వీరు బనూ అసద్ వర్గమునకు చెందినవారు. అంతేగాకా బనూ అబ్దుషంశ్ వర్గమునకు మిత్రపక్షకులు. బదర్ యుద్ధముతో పాటు ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న యుద్ధములన్నిటిలో వీరు ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వెన్నంటే వుండిరి. బైఅతే రిజ్వాన్‌లో అందరికంటే మొదట ఎవరు బైఅత్ చేసినారనే విషయములో భేదాభిప్రాయాలున్నవి. కొందరి దృష్టిలో అబ్దుల్లా బిన్ ఉమర్ బైఅత్ చేసినట్లు గలదు. మరి కొందరు హజ్రత్ సల్మా అల్ అఖూ పేరును ప్రస్తావించారు. కాని వాఖదీ దృష్టిలో హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ అందరి కంటే ముందు బైఅత్ చేసిరి.మరి కొందరి దృష్టిలో హజ్రత్ సనాన్ తండ్రి అందరికంటే ముందు బైఅత్ చేసినట్లు గలదు. మొత్తానికి ఏది ఏమైనప్పటికి బైఅతె రిజ్వాన్‌లో ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో బైఅత్ తీసుకోవడం మొదలు పెట్టగానే నా బైఅత్ తీసుకోండని హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ తన చెయ్యిని ముందుకు సాపిరని చరిత్రలో పొందుపర్చబడింది.

రెండవ అనుచరులు హజ్రత్ ఉమర్ (రజి) బానిస అయిన హజ్రత్ మహ్జ గారు.వీరి తండ్రి పేరు స్వాలిహ్, బదర్ యుద్ధములో అందరికంటే మొదట వీరే అమరులైనారు. వీరు యమన్‌కు చెందినవారు. వీరు మొదట ఖైదిగా హజ్రత్ ఉమర్ (రజి) వద్దకు తీసుకరావడం జరిగింది. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) వారికి ఉపకారం తలపెడుతూ వారికి స్వతంత్రమును కల్పించిరి. వీరు ఆరంభములో ప్రస్థానము చేసినవారిలో ఒకరు.

మరో అనుచరులు హజ్రత్ అబూ ఖుజైమ బిన్ ఔస్. వీరి తల్లి పేరు ఉమ్రా బిన్త్ మసూద్. వీరు హజ్రత్ మసూద్ బిన్ ఔస్ యొక్క సోదరులు. హజ్రత్ మసూద్ బిన్ ఔస్ బదర్ యుద్దములో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో వారు మృతి చెందిరి.

మరో అనుచరులు హజ్రత్ తమీమ్ మౌలా ఖరాష్ గారు బదర్, హజ్రత్ తమీమ్ హజ్రత్ ఖరాష్ స్వేచ్ఛయుత బానిస. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి మరియు హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ యొక్క స్వేచ్ఛయుత బానిసైన హజ్రత్ ఖబాబ్ మధ్యలో సోదర భావంను నెలకొల్పిరి. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

హజ్రత్ సాబిత్ బిన్ అక్రమ్ బిన్ స'లబ అను ఒక అనుచరులుండిరి. వీరి పూర్తి హజ్రత్ సాబిత్ బిన్ అక్రమ్ బిన్ సఅలబ బిన్ అద్ది బిన్ అజ్‌లాన్. వీరు అన్సార్ తెగకు చెందిన బనూ అమ్రూ బిన్ ఔఫ్‌కు మిత్రపక్షం వారు. వీరు బదర్ యుద్ధముతో పాటు అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ అని మరో అనుచులుండిరి. వారు తమ సోదరుడు హజ్రత్ ఉబైదహ్ హసీబ్‌తో కలిసి బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ హషామ్ బిన్ ఆమిర్ ఇట్లు ఉల్లేఖించిరి. ఉహద్‌లో అమరులైన వారిని సమాధి చేయుట గురించి ఆహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకోగా సమాధి పెద్దగా చేసి ఇద్దరిని లేదా ముగ్గురిని ఒకే సమాధిలో దింపండి, పవిత్ర ఖుర్‌ఆన్ ఎక్కువ తెలిసిన వారిని మొదట దింపండని వారు ఆదేశించిరి. మరల హజ్రత్ హషామ్ బిన్ ఆమిర్ ఇట్లు తెల్పిరి. మా తండ్రి గారైన హజ్రత్ ఆమిర్ బిన్ ఉమయ్యహ్ ఇద్దరి కంటే ముందే సమాధిలో దింపబడిరి.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 23 నవంబర్ 2018 ( 23 నబువ్వత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేటి నుండి నేను బద్రి అనుచరుల ప్రస్తావన మరల మొదలు పెట్టుచున్నాను. మొదటగా ప్రస్తావించబడే అనుచరుని పేరు హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్. వీరు బనూ అసద్ వర్గమునకు చెందినవారు. అంతేగాకా బనూ అబ్దుషంశ్ వర్గమునకు మిత్రపక్షకులు. బదర్ యుద్ధముతో పాటు ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న యుద్ధములన్నిటిలో వీరు ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వెన్నంటే వుండిరి. బైఅతె రిజ్వాన్‌లో అందరికంటే మొదట ఎవరు బైఅత్ చేసినారనే విషయములో భేదాభిప్రాయాలున్నవి. కొందరి దృష్టిలో అబ్దుల్లా బిన్ ఉమర్ బైఅత్ చేసినట్లు గలదు. మరి కొందరు హజ్రత్ సల్మా అల్ అఖూ పేరును ప్రస్తావించారు. కాని వాఖదీ దృష్టిలో హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ అందరి కంటే ముందు బైఅత్ చేసిరి.మరి కొందరి దృష్టిలో హజ్రత్ సనాన్ తండ్రి అందరికంటే ముందు బైఅత్ చేసినట్లు గలదు. మొత్తానికి ఏది ఏమైనప్పటికి బైఅతె రిజ్వాన్‌లో ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో బైఅత్ తీసుకోవడం మొదలు పెట్టగానే నా బైఅత్ తీసుకోండని హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ తన చెయ్యిని ముందుకు సాపిరని చరిత్రలో పొందుపర్చబడింది. అందుకు ఏ విషయము కొరకు బైఅత్ చేస్తున్నావని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రశ్నించగా, హజ్రత్ సనాన్ (రజి) మీ హృదయంలో ఉన్న విషయమును గూర్చి అని సమాధానమిచ్చిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా హృదయంలో ఏమి ఉన్నదో నీకు తెలుసునా? అని ప్రశ్నించిరి. అనుచరుపై ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిహిత ప్రభావం అధికముగా ఉండేది, ఫలితముగా విజయము లేదా అమరత్వము కొరకు అని హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ సమాధానమిచ్చిరి. అప్పుడు హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ ఏ విషయముల కొరకు బైఅత్ చేసినాడో అదే విషయముల కొరకు మేము కూడ బైఅత్ చేస్తామని ఇతర అనుచరులు అనడం మొదలు పెట్టిరి.

(రోజుల్ అనఫ్, సంపుటి4, పుట 62, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(సీరత్ హల్బియత్ సంపుటి3, పుట 26, బాబ్ జికర్ మఘాజియా(స), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) ( అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 69, సనాన్ ఇబ్నే అబి సనాన్ వమిన్ బని అబ్దుషంశ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 561, సనాన్ బిన్ అబి సనాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ప్రస్థానము చేసిన పెద్ద అనుచరులలో హజ్రత్ సనాన్ ఒకరిగా పరిగణించబడేవారు. (సీరత్ ఇబ్నే కసీర్, పుట 280, అస్మా అహులుల్ బదర్, హర్ఫ్ అస్సైన్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005)(తారీఖుల్ ఇస్లామ్ వ వఫియత్ అల్ మషాహిర్ వల్ అఅలామ్ సంపుటి3, పుట 371, దారుల్ కుతుబ్ అరబి బెహ్‌రూత్ 1993, సేకరణ మక్తబతుల్ షామిలత్)

తులైహ బిన్ ఖువైలద్ ప్రవక్తృత్వ ప్రకటన చేసినప్పుడు బనూ మాలిక్ కొరకు పర్యవేక్షకులుగా వున్న హజ్రత్ సనాన్ ఒక ఉత్తరము వ్రాసి అందరి కంటే మొదట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారమందించిరి. (తారీఖుత్తిబ్రి, సంపుటి3, పుట 245, సనత్ అహద అష్రత...... ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2002).

రెండవ అనుచరులు హజ్రత్ ఉమర్ (రజి) బానిస అయిన హజ్రత్ మహ్జ గారు.వీరి తండ్రి పేరు స్వాలిహ్, బదర్ యుద్ధములో అందరికంటే మొదట వీరే అమరులైనారు. వీరు యమన్‌కు చెందినవారు. వీరు మొదట ఖైదిగా హజ్రత్ ఉమర్ (రజి) వద్దకు తీసుకరావడం జరిగింది. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) వారికి ఉపకారం తలపెడుతూ వారికి స్వతంత్రమును కల్పించిరి. వీరు ఆరంభములో ప్రస్థానము చేసినవారిలో ఒకరు. వీరు బదర్

యుద్ధాములో పాల్గొన్నారు, ఆపై ముందుగా తెల్పినట్లుగా ఆ గౌరవస్థాయిని దక్కించుకున్నారు. ఇస్లాం సైన్యంలో అందరి కన్న ముందు వీరే అమరులైనారు. రెండు వరుసల మధ్యలో వీరు గలరు. ఒక్కసారిగా ఒక బాణం వీరికి తగిలెను. ఫలితముగా వీరు అక్కడిక్కడే అమరులైరి. హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యబ్ కథనము ప్రకారము హజ్రత్ మహ్జ అమరులైనప్పుడు వారీ పదాలు ఉచ్చరించుచుండిరి. ఇన్నా మహ్జవున్ వఇలా రబ్బీ అర్‌జవు అనగా నా పేరు మహ్జ నేను నా పోషకుడైన అల్లాహ్ తఆలా వద్దకు వెళ్ళుచున్నాను. హజ్రత్ మహ్జ వలా తత్‌రిదుల్లజీనా యద్‌ఊనా రబ్బహుం బిల్ ఘదావతి వల్ అషియ్యి యురీదూన వజ్‌హహు (అల్ అనామ్ 53) అను సూక్తి అవతరించబడిన వారి వర్గమునకు చెందినవారు. అనగా తన సంరక్షకుని ప్రీతని కోరుచు ఉదయం మరియు సాయంత్రం అతనిని పిలుచుకొను వారిని నీవు దూషించకుము. వీరే గాకుండా ఈ సూక్తి పరిగణలోకి హజ్రత్ బిలాల్, హజ్రత్ సొహెబ్, హజ్రత్ అమ్మార్, హజ్రత్ ఖబ్బాబ్, హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్‌వాన్, హజ్రత్ జెస్ బిన్‌ఖౌలీ, హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీరత్ గలరు.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 299-300 మహ్జ బిన్ స్వాలిహ్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(అసదుల్ ఘాబా సంపుటి 5, పుట 268, మహ్జ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)( కంజులుల్ ఆమాల్ సంపుటి 10, పుట 408, కితాబుల్ ఫుజ్‌వాత్ హదీస్ 29985 ప్రచురణ, మోసతుర్రిసాలత్ బెహ్రూత్ 1985).

ఇక్కడ అవతరించిన సూక్తి యొక్క అర్థము నవూజుబిల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేద అనుచరులను దూషించేవారని కాదు. నిజానికి హుజూర్ (స) ప్రేమానురాగాలు, ఆదరాభిమానాలు, దయాగుణాలు పేదల పట్ల అమితముగా ఉండేవని మనకు హదీసుల ద్వారా తెలుస్తునే ఉన్నాయి. పైగా ఆ పేద అనుచరుల స్థితులను పరిశీలించినను మనకు అర్థమవుతూనే ఉన్నాయి. వాస్తవానికి ఈ సూక్తి తమకే అధిక గౌరవ మర్యాధలు లభించాలని ఆశించే ఆ ధనవంతుల కొరకు, సంపన్నుల కొరకు. అందుకు అల్లాహ్ తాలా వారికి ఈ విధముగా సమాధానమిచ్చెను. అనగా ఏ పేద ప్రజలు ఆరాధనలలో, దైవ నామస్మరణలో ముందంజలో ఉంటారో వారి గౌరవ మర్యాదలు అల్లాహ్ దృష్టిలో మీ వంశ మరియు సిరి సంపదల కన్న ఎంతో విలువైనవని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆదేశించాను. అల్లాహ్ ఆదేశించునదే అతని ప్రవక్త అమలుపరుచును. తమ స్థాయి గొప్పదని భావించే దనవంతులకు ఈ సూక్తి ద్వారా అల్లాహ్ తాలా మీ గౌరవ మర్యాదలు, సిరి సంపదల పట్ల అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు ఎలాంటి ఆశలేదని సమాధానమిచ్చెను. వారికి పేదవారే ముఖ్యం.

ఆమిర్ బిన్ ముఖ్లద్ అని మరో అనుచరులండిరి. వీరి తల్లిగారి పేరు అమ్మార్ బిన్తె ఖన్సా. వీరు ఖజ్‌రుజ్ తెగకు చెందిన బనూ మాలిక్ బిన్ నజ్జార్‌కు చెందిన వర్గమునకు చెందినవారు. బదర్ యుద్ధములో, ఉహద్ యుద్ధములో పాల్గొని, ఉహద్ యుద్ధములో అమరులైరి.

(అల్లబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 375,376. ఆమీర్ బిన్ ముఖ్లద్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ సంపుటి 1990).

హజ్రత్ హాతిబ్ బిన్ అమర్ బిన్ అబ్దె షంస్ అని మరో అనుచులండిరి. అబూ హాతిబ్ అని వీరికి ఒక భిరుదు కూడ గలదు. వీరు బనూ ఆమీర్ బిన్ లువియ్య తెగకు చెందిన వారు. వీరి తల్లి గారు బనూ అష్‌జహ్ వర్గమునకు చెందినవారు, పేరు అస్మా బిన్తె హారిస్ బిన్ నౌఫిల్. హజ్రత్ సుహెల్ బిన్ ఉమ్రూ మరియు హజ్రత్ సులైత్ బిన్ ఉమ్రూ, మరియు హజ్రత్ సుక్రాన్ బిన్ ఉమ్రూ వీరికి సోదరులు. హజ్రత్ హాతిబ్ ఉమ్రూ సంతానంలో ఉమ్రూ బిన్ హాతిబ్‌యే గలరు. వీరి తల్లి పేరు రైయిత బిన్తె అల్కమ.

(అసదుల్ ఘాబా సంపుటి 1, పుట 662, హాతిబ్ బిన్ ఉమ్రూ, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 309, హాతిబ్ బిన్ ఉమ్రూ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ సంపుటి 1990).

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు మారక ముందే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ప్రచారము వలన ఇస్లాం స్వీకరించిరి. ఎబిసీనియా పుణ్యభూమి వైపు రెండు పర్యాయములు వలస వెళ్ళిరి. ప్రథమ ప్రస్థానము సందర్భమున అందరి కంటే ముందు వలస వెళ్ళిన వ్యక్తి హజ్రత్ హాతిబ్ బిన్ అమర్ బిన్ అబ్దె షంశ్ అని మరో కథనములో పేర్కొనబడింది. వీరు మక్కాను వదిలి మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు హజ్రత్ అబూ లుబాబ బిన్ అబ్దుల్ ముంజిర్ సోదరులైన హజ్రత్ రాఫిఅ బిన్ అబ్దుల్ ముంజిర్ గారి గృహములో బస చేసిరి. బదర్ యుద్ధములో తమ సోదరుడు హజ్రత్ సలీద్ బిన్ అమర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి, ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 309, హాతిబ్ బిన్ ఉమ్రూ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 117-119, బాబ్ ఇస్లామ్ అబీ బకర్ వ మిన్ మఅఊ మిన్నసాబిఖీన్ ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009).

హజ్రత్ సౌదహ్ వివాహము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ సలీత్ బిన్ ఉమ్రూయే జరిపించిరి. మరి కొందరి దృష్టిలో హజ్రత్ హాతిబ్ (రజి) చేయించిరి. ఆ సమయంలోనే 400 దిర్‌హమ్‌ను మెహర్‌గా నిశ్చయించడమైనది.

ఈ వివాహంను గూర్చి అత్తబుకాతుల్ కుబ్రాలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. హజ్రత్ సౌదఅ (రజి) భర్త ముందుగా హజ్రత్ సుక్రాన్ బిన్ ఉమ్రూ మరియు హజ్రత్ హాతిబ్ బిన్ ఉమ్రూ గారి సోదరుడు. వీరు ఎబిసీనియా నుండి తిరిగి మక్కా వచ్చిన సమయంలో మరణించిరి. హజ్రత్ సౌదా (రజి) వితంతు వ్యవధి తీరగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి వివాహ సందేశంను అందించిరి. అందుకు హజ్రత్ సౌదా(రజి) నా వ్యవహారమంతయు మీ చేతిలోనే ఉన్నదని ఖబురు పంపిరి. అప్పుడు హుజూర్ (స) మీ కుటుంబ సభ్యులలో ఒకరిని ఈ కార్యము కొరకు నిశ్చయించుమని తెల్పిరి. అనగా మన వివాహం జరిపించుటకు ఒకరిని నిశ్చయించుమని సూచించిరి. ఆ సూచన మెరకు హజ్రత్ సౌదా (రజి) హజ్రత్ హాతిబ్ (రజి)ను నిర్ణయించిరి. ఈ విధముగా హజ్రత్ హాతిబ్ (రజి) హజ్రత్ సౌదా (రజి) వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిపించిరి. హజ్రత్ ఖదీజా (రజి) మరణించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకున్న మొదటి మహిళ హజ్రత్ సౌదా (రజి)యే. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 661, బాబ్ జికర్ అజ్‌వాజ సౌదా బిన్తె జుమిఅ (రజి) ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009)(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 42, జికర్ అజ్‌వాజ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హుదేబియాలో చేసినటు వంటి బైఅతె రిజ్వాన్‌లో కూడ వీరు పాల్గొనిరి.

(కితాబుల్ ముఘాజి సంపుటి 2, పుట 92, బాబ్‌ఘజ్వా హుదేబియా, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 2004)

మరో అనుచరులు హజ్రత్ అబూ ఖుజైమ బిన్ జౌస్. వీరి తల్లి పేరు ఉమ్రూ బిన్తె మసూద్. వీరు హజ్రత్ మసూద్ బిన్ జౌస్ యొక్క సోదరులు. హజ్రత్ మసూద్ బిన్ జౌస్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో వారు మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 373, అబూ ఖజీమా బిన్ జౌస్(రజి), మసూద్ బిన్ జౌస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్రూత్


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

1990).

మరో అనుచరులు హ॥జ్రత్ తమీమ్ మౌలా ఖరాష్ గారు బదర్, హ॥జ్రత్ తమీమ్ హ॥జ్రత్ ఖరాష్ స్వేచ్ఛయుత బానిస. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి మరియు హ॥జ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ యొక్క స్వేచ్ఛయుత బానిసైన హ॥జ్రత్ ఖబాబ్ మధ్యలో సోదర భావంను నెలకొల్పిరి. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 429, తమీమ్ మౌలా ఖరాష్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మరో అనుచరులు హ॥జ్రత్ మున్జిర్ బిన్ ఖుదామ. హ॥జ్రత్ మున్జిర్ బిన్ ఖుదామ (రజి) బనూ ఘనమ్ తెగకు చెందినవారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.అల్లామా వఖ్దిగారి ప్రకారం వీరు బనూ ఖైనుఖా ఖైదీలపై పర్యవేక్షకునిగా నియమించబడిరి. (అల్ అసాబా ఫిత్తమీజి స్సహాబా, సంపుటి 6, పుట 172, మున్జిర్ బిన్ ఖదామా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 367, మున్జిర్ బిన్ ఖదామా(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్‌రూత్ 1990)

మరో అనుచరులు హ॥జ్రత్ హారిస్ బిన్ హాతిబ్, వీరికి అబూ అబ్దుల్లాహ్ అను భిరుదు గలదు. వీరి తల్లి పేరు ఉమామ బిన్తె సామత్, వీరు అన్సారు తెగకు చెందిన ఔస్ వర్గమునకు చెందినవారు. వీరు హ॥జ్రత్ సుఅలబా బిన్తె హాతిబ్ సోదరులు. హ॥జ్రత్ హారిస్ బిన్ హాతిబ్ మరియు హ॥జ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ యుద్ధము కొరకు వెళ్ళు చుండిరి. కాని రౌహ ప్రదేశములో హ॥జ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను మదీనాకు పాలకునిగా చేసి, హ॥జ్రత్ హారిస్ బిన్ హాతిబ్‌ను బనూ అమర్ బిన్ ఔఫ్‌నకు నాయకునిగా చేసి మదీనా తిరిగి పంపిచిరి. అయినా కూడ వీరిద్దరిని బదర్‌లో పాల్గొన్నవారిగా పరిగణించి యుద్ధ సామాగ్రిలో భాగము కూడ వారికి పంచిరి. హ॥జ్రత్ హారిస్ బిన్ హాతిబ్ బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధములతో పాటు బైఅతె రిజ్వాన్‌లో కూడ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను సత్కారము పొందిరి. ఎందుకనగా వీరు యుద్ధానికి పూర్తిగా సిద్ధమై వెళ్ళుచుండిరి. బదర్ యుద్ధములో పాల్గొనాలనే పూర్తి సంకల్పంతో వారు ప్రయాణించుచుండిరి. అందువలనే ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని నాయకుడిగా నియమించినప్పటికి వారిని బదర్ సైనికులలో పరిగణించిరి. ఖైబర్ యుద్ధములో ఒక యూదుడు కోట పైనుండి బాణము విసరగా అది హ॥జ్రత్ హారిస్ బిన్ హాతిబ్ తలకు తగిలినందున వారు అమరులైరి. (అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 598, హారిస్ బిన్ హాతిబ్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 351, హారిస్ బిన్ హాతిబ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హ॥జ్రత్ స'లబ బిన్ జైద్ అను మరొక అనుచరులుండిరి. వారు అన్సార్‌లోని బనూ ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు హ॥జ్రత్ సాబిత్ బిన్ జజ్‌లాకు తండ్రి. హ॥జ్రత్ స'లబ బిన్ జైద్‌కు అల్ జజ్అ అను భిరుదు గలదు. అల్ జజ్అ అను భిరుదు వారికి వారి ధైర్యం, వారి పటిష్టత, వారి వీరత్వం వలన లభించింది. అనగా గట్టి ధనం గల చెట్టు మొదలును కూడ అల్ జజ్అ అని పిలుచుకుంటారు. అంతేగాకా ఇంటికి వేయు పిల్లరులను, బీమ్‌లను కూడ అల్ జజ్అ అందురు. మొత్తానికి వీరు ఎంతో ధైర్యశాలి, వీరులు. అందుకే వీరికి అల్ జజ్అ అను భిరుదు లభించింది. ఇంతకు మించి మరేలాంటి కథనాలు హ॥జ్రత్ స'లబను గూర్చి పొందుపర్చబడలేదు.

(అసదుల్ ఘాబా సంపుటి 1, పుట 467, స'అబ బిన్ జైద్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 428, సాబిత్ బిన్ స'లబ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(అరబిక్- ఇంగ్లీష్ లెక్సికన్ బై ఎడ్వర్డ్ విలియం లేన్ పార్ట్-2, పేజ్ 396) (లైబ్రేయిరి డూ లిబాన్ 1968).

మరో అనుచరులు హ॥జ్రత్ అఖ్బ బిన్ వహబ్ ఒక అనుచరులుండిరి. హ॥జ్రత్ అక్బా బిన్ వహబ్‌ను ఇబ్నే అబి వహబ్ అని కూడ పిలుచుకుంటారు. వీరు బనూ అబ్దుషంశ్ బిన్ అబ్దుల్ మన్నాఫ్ తెగకు మిత్రపక్షకులు. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాలటు అన్ని యుద్ధములలో అంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

(అసదుల్ ఘాబా సంపుటి 4, పుట 59, అఖ్బా బిన్ వహబ్(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్‌రూత్ 2003)(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 70, అఖ్బా బిన్ వహబ్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్‌రూత్ 1990).


యూదుల ఒక బృందము అంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అగుటకు మదీనా వచ్చెను. హుజూర్ (స) వారికి ఇస్లాం సందేశము అందించగా వారు నిర్మొహమాటంగా నిరాకరించిరి. ఈ నిర్మొహమాట నిరాకరణ వలన వారిని నిందించిన వారిలో హ॥జ్రత్ అఖ్బ బిన్ వహబ్ కూడ వుండిరి. ఈ కథనము ఈ విధముగా గలదు. ఒక సందర్భములో ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హ॥జ్రత్ నూమాన్ బిన్ అజా, బహెరి బిన్ అమ్రూ మరియు షాఇష్ బిన్ అద్ది వచ్చిరి. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా వారితో ముచ్చటించి ఆ తరువాత వారిని అల్లాహ్‌వైపు ఆహ్వానించిరి. దేవుని ఆగ్రహం నుండి భయపెట్టిరి. అందుకు వారు ఓ ముహమ్మద్!(సల్లల్లాహు అలైహి వసల్లం) మేము దేవుని కుమారులము, అతని ప్రియమైనవారలము కావున మీరు మమ్ములను ఏ విషయంను గూర్చి భయపెట్టుచున్నారు? అని ప్రశ్నించిరి. అందుకు అల్లాహ్ తాలా ఆ అన్సారులు పలికిన పలుకులకు ఈ సూక్తిని అవతరింపజేసెను. అనగా యూదులు, క్రైస్తవులు ఇట్లందురు, మేము దేవుని సంతానము, అతని ప్రియులము. అందుకు నీవిట్లనుము, అలాగైనచో అతడు మీ తప్పులకు మిమ్ములను ఎందుకు శిక్షిస్తున్నాడు?. అలా కాదు అతడు సృష్టించినవారిలో మీరు ఒకరు, అనగా కేవలం మీరు మానవులు. అతడు కోరుకున్నవారిని క్షమించును, అతడు కోరుకున్న వారిని శిక్షించును. భూమ్యాకాశముల అధికారం కేవలం అల్లాహ్‌తాలాకే గలదు. ఆ రెండింటి మధ్యలో ఉన్న వాటిపై కూడ (అతనికే సర్వాధికారం గలదు.)చివరికి అతని వద్దకే తిరిగి వెళ్ళవలసి యున్నది. (అల్ మాఇదా: 19).

ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారం ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు ఇస్లాం స్వీకరించమని ఆహ్వానించినప్పుడు, వారికి శ్రద్ధ కల్పించినప్పుడు, అన్యారాధన చేసినచో అల్లాహ్ శిక్షించునని భయపెటిట్టనప్పుడు వారు కేవలం ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారు తీసుకవచ్చినటు వంటి బోధనలను కూడ తిరస్కరించారు. అప్పుడు హ॥జ్రత్ ముఅజ్ బిన్ జబల్, హ॥జ్రత్ సఅద్ బిన్ ఉబాద, హ॥జ్రత్ అఖ్బా బిన్ వహబ్ వారితో ఇట్లనిరి. ఓ యూదుల తెగలారా! దేవునికి భయపడుము. దేవునిపై ప్రమాణం, వారు దేవుని ప్రవక్త అని కూడ మీకు తెలుసును. మీరే స్వయముగా మా ముందు వారి అవతరణకు పూర్వం ఈ విషయాన్ని ప్రస్తావించేవారు. మా ముందు వారి విశిష్టతలను ప్రస్తావించేవారు. అందుకు రాఫిఅ బిన్ హురైమ్లా మరియు వహబ్ బిన్ యహూజ్ ఇట్లనిరి, మేము ఇలా తెలుపలేదుగా, అల్లాహ్ తాలా మూసా ప్రవక్త తరువాత మరేలాంటి గ్రంథమును అవతరింప జేయలేదు, అవతరింప జేయవలసిన అవసరం అతనికి లేదు. అంతేగాకా అల్లాహ్ తాలా మూసా అలైహిస్సలాం తరువాత మరెవరిని కూడ శుభవార్తలనందించు వారిగా, భయపెట్టు వారిగా అవతరింపజేయలేదు, ఇకపై చేయవలసిన అవసరం అతనికి లేదు. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 265-266, బాబ్ మా నజూలు ఫిల్ మునాఫిఖీన్ వల్ యహూద్, ప్రచురణ దారే ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009).

మొత్తానికి వారు పూర్తిగా తిరుగబడ్డారు. వాస్తవానికి తౌరాత్‌లో ఇందుకు గల భవిష్యవాణులు కూడ గలవు. నేడు కూడ కొందరి ముసల్మానుల పరిస్థితి ఈ విధముగానే యున్నది. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించుటకు సిద్దముగా లేరు. గతంలో వస్తారని ప్రకటణలు చేసేవారు, కాని నేడు ఎవరు

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

అవతరించరని ప్రచారం చేస్తున్నారు.

మరో అనుచరులు హ్రజత్ హబీబ్ బిన్ అస్వద్, వీరి పూర్తి పేరు హ్రజత్ హబీబ్ బిన్ అస్వద్ బిన్ సఅద్. వీరు అన్సార్ తెగకు చెందిన బనూ హ్రరామ్ వర్గమునకు  చెందిన స్వతంత్ర బానిస. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.వీరికి ఎలాంటి సంతానం లేదు. వీరిని గూర్చి ఖబీబ్ అనే పేరు ద్వారా కూడ తెలుసుకోవచ్చును. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 429, హబీబ్ బిన్ అస్వద్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్  బెహ్రూత్ 1990) (అల్ అసాబ ఫిత్తమీజి, సంపుటి 2, పుట 18, హబీబ్ బిన్ సఅద్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995)(అసదుల్ ఘాబా సంపుటి 1, పుట 671, హబీబ్ బిన్ అస్వద్(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్  2003).

మరో అనుచరులు హ్రజత్ హుసైమా అన్సారి. హ్రజత్ హుసైమా బనూ అష్జ తెగకు చెందినవారు. బనూ ఘనమ్ బిన్ మాలిక్ బిన్ నజ్జార్‌కు మిత్రపక్షకులు. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు హ్రజత్ ముఆవియ బిన్ అబి సుఫ్యాన్ కాలములో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 377, హుసైమా(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

మరో అనుచరులు రాఫిఅ బిన్ హారిస్. వీరి పూర్తి పేరు రాఫిఅ బిన్ హారిస్ సవాద్. వీరు అన్సార్ తెగకు  చెందిన నజ్జార్ వర్గీయులు.  బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారు హ్రజత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో మృతి చెందిరి. హ్రఅతని పేరు కూడ హారిస్. జత్ రాఫిఅ బిన్ హారిస్‌కు ఒక కుమారుడు గలడు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 373, రాఫిఅ బిన్ హారిస్(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

మరల రుఖైల బిన్ స'లబ అను అన్సార్ బద్రి అనుచరులుండిరి. వీరి పేరు కూడ వివిధ రకాలుగా తెలుపుతారు. కొందరు రుఖైల, మరి కొందరు రుజైల, ఇతరులు రుహైల అని ప్రస్తావిస్తుంటారు. వీరి తండ్రి ఏరు సలబ బిన్ ఖాలిద్. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వీరి ఖజ్‌రజ్ వర్గమునకు  చెందిన బనూ బైజా అను  ఉప వర్గమునకు  చెందినవారు. సఫ్ఫైన్ యుద్ధములో వీరు హ్రజత్ అలీ పక్షాన యుండిరి.( అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 273, రుఖైల బిన్ సఅలబ(రజి),  సంపుటి 1, పుట 509, జుబైల బిన్ సఅలబ(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003),(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 450, రుఖైల బిన్ సఅలబ(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రియాబ్ అను మరో అనుచరులుండిరి. మక్కాలో అందరికంటే ముందు ఇస్లాం స్వీకరించిన ఆరుగురు అన్సారీలలో ఒకరిగా వీరిని పరిగణిస్తారు. హ్రజత్ జాబిర్ అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులు కూడ ఉల్లేఖించిరి.(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 431, జాబిర్ బిన్ అబ్దుల్లాహ్(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

మొదటి బైఅత్ ఉఖ్బాలో అన్సార్‌లోని మొట్ట మొదట ఇస్లాం స్వీకరించినది వీరే. మొదటి ఉఖ్బా రాత్రి వేళ కొందరు అన్సారులు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయినారు. ఆ సమయంలో మీరు ఏ వర్గానికి చెందినవారని హుజూర్ (స) వారిని అడుగగా వారు తమ పూర్తి వివరాలను తెల్పినారు. వీరు బనూ నజ్జార్‌కు చెందిన ఆరుగురు సభ్యులు. అసద్ బిన్ జురార, ఔఫ్ బిన్ హారిస్ బిన్ రఫాఅ బిన్ అఫ్రా, రాఫిఅ బిన్ మాలిక్ బిన్ అజ్‌లాన్, ఖత్బా బిన్ ఆమిర్ బిన్ హదీదత్, ఉఖ్బా బిన్ ఆమిర్ బిన్ నాబి బిన్ జైద్, జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రాఇబ్, వీరందరు ఇస్లాంను  స్వీకరించిరి. వీరు మదీనా చేరుకున్న తరువాత మదీనా వారికి ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తెలియపర్చుతూ ఇస్లాంను గూర్చి ప్రచారం ప్రారంభించిరి. (అసదుల్ ఘాబా సంపుటి 1, పుట 492, జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రాఇబ్(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

హ్రజత్ సాబిత్ బిన్ అక్రమ్ బిన్ స'లబ అను ఒక అనుచరులుండిరి. వీరి పూర్తి హ్రజత్ సాబిత్ బిన్ అక్రమ్ బిన్ సఅలబ బిన్ అద్ది బిన్ అజ్‌లాన్. వీరు అన్సార్ తెగకు చెందిన బనూ అమ్రూ బిన్ ఔఫ్‌కు మిత్రపక్షం వారు. వీరు బదర్ యుద్ధముతో పాటు అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి 1, పుట 199, సాబిత్ బిన్ అక్రమ్(రజి), ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత మస్జిద్ ప్రాంగణంనకు చెందిన కొంత భాగాన్ని కేటాయిస్తూ ఒక ఇంటిని నిర్మించుకొమ్మని ఆసిమ్ బిన్ అద్దికి సూచించిరి. కాని ఆసిమ్ ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ తాలా కొన్ని సూక్తులను అవతరింపజేసినటు వంటి ఆ ప్రాంతాన్ని నేను గృహముగా నిర్మించుకోలేను, కాని దానిని సాబిత్ బిన్ అక్రమ్‌కు ఇవ్వండి, ఎందుకనగా వారికి ఎలాంటి గృహములేదని వారు విన్నవించుకొనిరి. ఫలితముగా ఆ ప్రాంతాన్ని హుజూర్ (స) సాబిత్ బిన్ అక్రమ్‌కు ఇచ్చిరి. వీరికి సంతానం లేకుండెను. (సబలుల్ హుదా వ ర్రషాద్ సంపుటి 5, పుట 677, బాబ్ జికర్ అమర్ మస్జిద్ జర్రార్... ప్రచురణ   అల్ ఖాహిర 1992).

బహుశా ఇది మస్జిద్ ప్రాంతానికి చెందిన కొంత భాగమై ఉండవచ్చును లేదా మస్జిద్‌కు సమీపంలో గల ప్రాంతమై ఉండవచ్చును. బహుశ అక్కడ కొన్ని రోజులు నమాజ్ కూడ సల్పి ఉండవచ్చును. మొత్తానికి అనువాదం చేయువారు సరిగా అనువాదం చేయలేదు. కొన్ని విషయాలకు చెంది పూర్తి వివరాలు పేర్కొనబడలేదు. కావున పరిశీలన శాఖవారు హదీస్‌లను పంపునప్పుడు పూర్తి పరిశీలన తరువాత పంపగలరు. అంతేగాని పాఠశాల పిల్లల వలే అనువాదం చేసి పంపకూడదు.

మౌతా యుద్ధములో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అమరులైన తర్వాత ఇస్లామీ పతాకము హ్రజత్ సాబిత్ బిన్ అక్రమ్ పట్టుకొని, ఇట్లనిరి. ఓ ముస్లిములారా! తమలోని ఒకరిని తమ నాయకునిగా ఎన్నుకోండి. మేము మిమ్ములను నియమించుకుంటున్నామని ప్రజలనిరి. నేనిలా చేయలేనని వారనిరి. అప్పుడు ప్రజలు హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్‌ను తన నాయకునిగా నియమించుకొనిరి. ఇబ్నే హష్షామ్‌లో దీనిని గూర్చి విపులంగా గలదు. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 533, బాబ్ జికర్ ఘజ్వా మౌతా, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్, బెహ్రూత్ 2009)

చరిత్ర ప్రకారము మౌతా యుద్ధము సందర్భమున శత్రువుల సైన్యమును ముస్లిములు చూచినప్పుడు వారి యుద్ధ సామాగ్రిని చూచి ఈ సైన్యమును ఎవరు ఎదురించలేరని వారు భావించసాగిరి. హ్రజత్ అబూ హురైర(రజి) ఇలా తెల్పిరి. నేను మౌతా యుద్ధములో పాల్గొన్నాను. శత్రువులు మాకు అతి సమీపంలోకి వచ్చినప్పుడు మేము వారిని స్పష్టముగా చూశాము. వారి సైన్యం, ఆయుధాలు, గుర్రాలు, కవచాలు, బర్ఛీలు అసంఖ్యాముగా గలవు.  వారిని ఎదురించుట ఎవరికి సాధ్యం కాదు. వాటన్నింటిని చూడగానే నా కళ్లు బైర్లు కమ్మాయి. ఆ సమయంలో హ్రజత్ సాబిత్ బిన్ అక్రమ్ నాతో ఇట్లనిరి. ఓ అబూహురైరహ్! నీవు ఏదో పెద్ద సైన్యమును చూసినట్లున్నావు.  అందుకు అవునని నేను బదులిచ్చితిని. నీవు మాతో బదర్‌లో పాల్గొనలేదా? అక్కడ కూడ మాకు ఆధిక్యత వలన విజయము లభించలేదు.(సబీలుల్ హుదా వర్రషాద్, సంపుటి 6, పుట 148, బాబ్ ఫి సిరియత్ మౌతా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993).

అల్లాహ్ తఆలా శుభము తో విజయము వరించెను. ఇక్కడ కూడ అదే సంభవించునని  వారనిరి.

హ్రజత్ అబూబకర్ ఖిలాఫత్‌లో హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి వీరు బహిష్కృతుల వైపు బయలు దేరిరి. హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ పోరాడుచున్నప్పుడు అజాన్ వినబడినచో పోరాడేవారు కాదు. బుజాఖ ప్రాంతములో వున్న వారి వద్దకు వీరు చేరినప్పుడు వారు హ్రజత్ ఉకాశ బిన్ ముహ్‌సిన్, హ్రజత్ సాబిత్ బిన్ అక్రమ్‌ను శత్రువు గురించి సచామారము తీసుకొని రావాలని వారు పంపిరి. వారిద్దరు గుర్రములపై స్వారి అయిరి. హ్రజత్ ఉకాశ  గుర్రం పేరు అజ్జరామ్ కాగా, హ్రజత్ సాబిత్ గుర్రం పేరు అల్ ముహబర్, మొత్తానికి వీరిద్దరు తులైహ, అతని సోదరుడైన సల్మాకు తారసపడిరి. ఆ ఇద్దరు సోదరులు కూడ అనుచరుల వలె ముందస్తు సమాచారము కొరకు సైన్యము కంటే ముందు వచ్చిరి. హ్రజత్ ఉకాశకు తులైహ తారసపడగా హ్రజత్ సాబిత్‌నకు సల్మా తారస పడెను. వారిద్దరు ఈ ఇద్దరు అనుచరులను హత మార్చిరి. అబూ వాఖిద్ లైసి ఇలా ఉల్లేఖించిరి. మేము  200ల సైనికులం సైన్యం కంటే ముందు వెళ్ళేవారము. జైద్ బిన్ ఖత్తాబ్ మాకు నాయకుడిగా వ్యవహరించేవారు. సాబిత్, ఉకాశలు మా ముందు వెళ్ళేవారు. మేము వారి వద్ద నుండి వెళ్ళుచుండగా వారి స్థితిని చూసి మాకు చాలా భాద వేసింది. ( వారు అమరులైన తరువాత వారి వద్ద నుండి సైన్యం వెళ్ళుచుండెను) హ్రజత్ ఖాలిద్ మరియు ఇతర ముసల్మానులు మా వెనుక ఉండిరి. మేము ఆ అమరుల వద్ద నిలబడి యున్నాము. ఇంతలోనే హ్రజత్ ఖాలిద్ వారి వద్దకు  చేరుకొనిరి. వారి ఆదేశానుసారం వారి రక్తపు దుస్తువులలోనే వారిని అక్కడే మేము సమాధి

చేసినాము.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 355-356, సాబిత్ బిన్ అక్రమ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

మరో కథనములో ఇలా గలదు. తరువాత కాలంలో తలీహా ముసల్మానుడైనప్పుడు హజ్రత్ ఉమర్(రజి) వారితో ఇట్లనిరి. హజ్రత్ ఉకాశ మరియు హజ్రత్ సాబిత్ బిన్ అక్రమ్ అను ఇరువురు ముసల్మానులను నీవు అమరులను చేసినందున నేను నిన్ను ప్రేమించలేను. అమరులను చేసిన ఆ వ్యక్తి తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించెను. ఆ సమయంలో హజ్రత్ ఉమర్(రజి) పై విధముగా తెలిపెను. అందుకు తలీహా ఇట్లు సమాధానమిచ్చెను. ఓ అమీరుల్ మోమినీన్! అల్లాహ్ తాలా వారికి నా చేతుల ద్వారా గౌరవాన్ని ప్రసాదించెను. (సుననుల్ కుబ్రా లిల్ బెహూఖీ సంపుటి 8, పుట 580-581, కితాబుల్ అష్రబత్ బాబ్ కితాలుల్ అహలుర్రాత్, హదీస్ 17631, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

వారికి సంతానం లేకుండెను. ముహమ్మద్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ సాబిత్‌ను తలీహా హిజ్రి 12 సం॥లో బుజాఖా ప్రాంతంలో అమరుడిని చేసెను.(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 355-356, సాబిత్ బిన్ అక్రమ్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ సల్మా బిన్ సలామా అని మరో బద్రి అనుచరులుండిరి. మదీనాలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరంభములో విశ్వసించినవారిలో వీరొకరు. వీరు అన్సార్‌కు చెందిన ఔస్ తెగయొక్క బనూ అష్అల్ వంశానికి చెందినవారు. (సీరతుస్సహాబ సంపుటి 3, పుట 391, సల్మా బిన్ సలామా(రజి), ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

మొదటి, రెండవ బైఅత్ అఖ్బాలో వీరు పాల్గొనిరి. బదర్‌తో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను అనుగ్రహము వారికి లభించినది. హజ్రత్ ఉమర్ రజి. వీరిని తమ ఖిలాఫత్ హయాంలో యమామాకు పాలకునిగా నియమించిరి. (అసదుల్ ఘాబా సంపుటి2, పుట 523, సల్మ బిన్ సలామా(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

ఉమర్ బిన్ ఖతాద ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సల్మా బిన్ సలామా మరియు హజ్రత్ అబూసిబ్రహ్ బిన్ అబీ హరమ్ మధ్య సోదర భావము ఏర్పాటు చేసిరి. కాని ఇబ్నే ఇస్‌హాఖ్ దృష్టిలో మాత్రం సల్మా బిన్ సలామా మరియు హజ్రత్ జుబైర్ బిన్ అల్ అవామ్ మధ్య సోదర భావము ఏర్పాటు చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 335, సల్మా బిన్ సలామా(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

వారు తమ బాల్యమును గూర్చి స్వయముగా ఈవిధముగా తెల్పిరి. నేను చిన్న పిల్లవాడిగా ఉన్న రోజులలో నేను నా కుటుంబీకుల మధ్య కూర్చొని ఉన్నాను. అంతలోనే ఒక యూద పండితుడు మా వద్దకు వచ్చి ప్రళయదినమును గూర్చి, అక్కడి లెక్కలు, తూకములను గూర్చి, స్వర్గం మరియు నరకంను గూర్చి ప్రస్తావించసాగెను. అన్యారాధులు, విగ్రహాలు అన్ని నరకములో పడవేయబడునని తెలిపెను. వారి కుటుంబీకులు అన్యారాధకులైనందున మరణించిన తరువాత మరల లేపబడునను విషయమును వారు అర్థం చేసుకోలేకపోయిరి. అందుకని వారు ఆ యూద పండితున్ని నిజముగా మరణించిన తరువాత మరల సజీవం చేయబడుదురా?, తమ కర్మలకు ప్రతిఫలమును పొందెదరా? అని ప్రశ్నించిరి. పరలోక జీవితమును గూర్చి వారికి ఎలాంటి అవగాహన లేకుండెను. అందుకు ఆ యూదుడు అవునని సమాధానమిచ్చెను. మరల వారు అందుకు తగిన సూచనలేవని ప్రశ్నించిరి. అప్పుడు ఆ పండితుడు మక్కా మరియు యమన్ వైపు సంజ్ఞ చేయుచూ ఈ ప్రాంతములో ఒక ప్రవక్త అవతరించునని తెలిపెను. అందుకు మరల వారు ఆ ప్రవక్త ఎప్పుడు అవతరించునని ప్రశ్నించిరి. ఇంతలోనే అతడు నావైపు సంజ్ఞ చేసెను. నేను పిల్లవాడిని, బాల్యంలో ఉన్నాను, ఆ పండితుడు నావైపు సంజ్ఞ చేస్తూ ఇట్లనెను. ఒకవేళ ఈ బాలుడు వయస్సును పొందినచో ఆ ప్రవక్తను తప్పకుండా ఇతడు చూచును. ఆ సంఘటన జరిగిన కొన్ని సంవత్సరాలకే నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ గూర్చి మాకు తెలిసింది. ఫలితముగా మేమందరం వారిని విశ్వసించాము. వారందరు విగ్రహారాధకులు, అగ్నిని పూజించువారు. అయినను విశ్వసించిరి. మరల ఇట్లనిరి. ఆ సమయంలో ఈ యూద పండితుడు కూడ సజీవంగానే యున్నాడు, కాని కేవలం అసూయ వలన అతడు విశ్వసించలేక పోయాడు. అందుకు మేము అతనితో మీరే మాకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించునని తెల్పినారు, కాని మీరే వారిని ఎందుకు విశ్వసించలేదని ప్రశ్నించగా అతడు నేను తెల్పిన ప్రవక్త అతడు కాదని సమాధానమిచ్చెను. ఆ విధముగా ఆ యూద పండితుడు అవిశ్వాసిగానే మరణించెను.

హజ్రత్ ఉస్మాన్ కాలములో కుట్రలు తలెత్తినప్పుడు వీరు ఒంటరితనమును అలవర్చుకొనిరి. దైవారాధనలో తమను తాము నిమగ్నం చేసుకొనిరి. (రహ్మత్ దారైన్‌కే సౌ షిదాయి, పుట 574-576, తాలిబుల్ హాష్మి, అల్ బదర్ పబ్లికేషన్స్ లాహోర్ 2003).

అనగా వారు ఏకాంతంను అలవర్చుకొనిరి. ఎందుకనగా ఆ సమయంలో అల్లరులు అధికముగా చెలరేగుచుండెను. అందుకే వారు తమను తాము కేవలం ఆరాధనల కొరకే అంకితం చేసుకొనిరి. వారు మరణించిన విషయంలో కూడ భేదాభిప్రాయములు గలవు. కొందరి దృష్టిలో వారు హిజ్రి 34వ సంవత్సరములో మరణించగా, మరి కొందరి దృష్టిలో వారు హిజ్రి 45వ సంవత్సరములో మరణించిరి. వారు మదీనాలో 74 సం॥ వయసులో మృతి చెందిరి.(అసాబతు ఫిత్తమీజి స్సహాబా సంపుటి3, పుట 125, సల్మా బిన్ సలామా బిన్ వఖష్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005)

హజ్రత్ జబర్ బిన్ అతీఖ్ అను మరో బద్రి అనుచరులుండిరి. బదర్ యుద్ధముతో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించేంత వరకు మదీనాలోనే నివాసముండిరి. హజ్రత్ జబర్ బిన్ అతీఖ్‌కు అబ్దుల్లాహ్ అను మరొక నామము గలదు. వారి సంతానంలో అతీఖ్ మరియు అబ్దుల్లాహ్ అను ఇరువురు కుమారులతో పాటు ఉమ్మేసాబిత్ అను ఒక కుమార్తే కూడ గలదు. జబర్ బిన్ అతీఖ్ మరియు ఖబ్బాబ్ బిన్ అరత్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. వారు 61 హిజ్రి సం॥లో యజీద్ బిన్ ముఆవియ కాలములో 71 సం॥ల వయసులో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 357, జబర్ బిన్ అతీఖ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

మరో అనుచరులు హజ్రత్ సాబిత్ బిన్ స'లబ వుండిరి. వీరిని సాబిత్ బిన్ జరహా అని కూడ పిలుస్తారు. వారు 70 అనుచరులతో కలిసి ద్వితీయ ఉఖ్బా (సానియా)లో పాల్గొనిరి. బదర్, ఉహద్, ఖందక్, హుదైబియా, ఖైబర్, మక్కా విజయము, తాయిఫ్ యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. తాయిఫ్ యుద్ధములో వారు అమరులైరి. హజ్రత్ సాబిత్ తన తండ్రి గారైన హజ్రత్ స'లబతో కలసి బదర్ యుద్ధములో పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి3, పుట 428-429, సాబిత్ బిన్ స'లబ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(అసదుల్ ఘాబా సంపుటి2, పుట 344, స'లబ బిన్ హారిస్ దారుల్ ఫికర్ నషర్ వ త్తవ్‌జీఉ బెహ్రూత్ 2003)

హజ్రత్ సుహైల్ బిన్ వహబ్ అని మరో అనుచరులుండిరి. వీరి పూర్తి పేరు హజ్రత్ సుహైల్ బిన్ వహబ్ బిన్ రబిఅ బిన్ ఉమ్రూ బిన్ ఆమిర్ ఖురైషి. వీరి తల్లి పేరు దఅద. కాని బైజా అను నామముతో గుర్తింపు గలదు. అందుకే వీరు కూడ ఇబ్నే బైజా నామముతో గుర్తింపు పొందారు. ఈ క్రమమంలోనే వారి పేరు పుస్తకాలలో సుహైల్ బిన్ బైజా అని కూడ ప్రస్తావించబడింది. వీరు ఖురైష్ వంశానికి చెందిన బనూ ఫిహర్ వర్గానికి చెందినవారు. (అల్ అసాబతు ఫిత్తమీజి స్సహాబా, సంపుటి 3, పుట 162, సుహైల్ బిన్ బైజా, ఖురైష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).(అసదుల్ ఘాబతు, సంపుటి 2, పుట 344, స'లబ బిన్ హారిస్ దారుల్ ఫికర్ వ తౌజీఉ, బెహ్రూత్ 2003).

వీరు ఆరంభ కాలములో ఇస్లాం స్వీకరించిరి. ఇస్లాం స్వీకరించిన తర్వాత ఎబిసీనియా వైపు వలస వెళ్ళిపోయిరి. ఇస్లాం గురించి బహిరంగ ప్రచారము మొదలైనప్పుడు వారు తిరిగి మక్కా వచ్చేసిరి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత మదీనా చేరిరి. (సీరతుస్సహాబా, సంపుటి 2, పుట 577,సుహైల్ బిన్ బైజా, దారుల్ ఇషాఅత్ కరాచి).

హజ్రత్ సుహైల్‌తో పాటు వారి సోదరుడు హజ్రత్ సఫ్వాన్ బిన్ బైజా కూడ బదర్ యుద్ధములో పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా లిఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 318, సఫ్వాన్ బిన్ బైజా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

వీరు 34 సంవత్సరాల వయస్సులో బదర్ యుద్ధములో పాల్గొన్నారు. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరి మూడవ సోదరుడు సొహెల్ అవిశ్వాసుల వైపు నుండి బదర్ యుద్ధములో పాల్గొనెను. అల్లామ ఇబ్నే హజర్ ఉస్కాలాని ఈ విధముగా వ్రాసారు. సొహెల్ మక్కాలోనే ఇస్లాంను స్వీకరించెను. కాని తాను ముసల్మానుడను విషయమును ఎవరికి తెలియనివ్వలేదు. ఖురైష్‌లు

వారిని తమతో పాటు బదర్‌కు తీసుకవెళ్ళారు, కాని వారు బంధీలైనారు. ఆ సమయంలో ఇబ్నే మసూద్ వారు మక్కాలో నమాజ్ సలుపుటను నేను చూశానని సాక్ష్యమిచ్చారు. ఆ విధముగా వారు విడిచిపెట్టబడ్డారు, ఆ తరువాత మదీనాలో వీరు మృతి చెందిరి. ఈ విధముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిది మరియు వీరి సోదరుడు సొహెల్ అంత్యక్రియ ప్రార్థనను మస్జిద్‌లో చదివించిరి.

హజ్రత్ సుహైల్ బిన్ బైజా ఇట్లు ఉల్లేఖించిరి. తబూక్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని తమ ఒంటెపై తమ వెనుక కూర్చోబెట్టుకొనిరి. మరల వారిట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగ ఓ సుహైల్! అని పిలువసాగిరి, అందుకు నేను ప్రతిసారి లబ్బేక్ యా రసూలుల్లాహ్ అని సమాధాన మిచ్చాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా మూడు సార్లు పిలువగా నేను మూడు సార్లు సమాధానమిచ్చాను. అలా పిలువడంలో గల అర్థంను ఇతర అనుచరులు కూడ అర్థం చేసుకున్నారు. ఫలితముగా వారి ముందు ఉన్నవారు, వారి వెనుక ఉన్నవారు వెంటనే వారి వద్దకు చేరుకొనిరి. ఇది కూడ ప్రజలను ప్రోగు చేయుటకు ఒక విధానం. ఒక పద్ధతి. ప్రజలందరు గుమిగూడగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధకుడు లేడని, అతడు ఒక్కడే అని, అతనికి మరెవరు సాటి లేరని సాక్ష్యమిచ్చువారిపై అల్లాహ్ తాలా ప్రళయ కాలంనాడు నరకంను నిషేధించును. (అల్ అసాబతు ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 3, పుట 162-163, సొహెల్ బిన్ బైజా, అల్ ఖురైష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).(అల్ అసాబతు ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 3, పుట 176, సొహెల్ బిన్ అస్సామ, అల్ ఖురైష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 317, సుహైల్ బిన్ బైజా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఇది చరిత్రకు సంబంధించిన పుస్తకము. దీనిని ముసల్మానులు కూడ చదువుతుంటారు. ఒక ముసల్మానుడికి ఇదొక నిర్వచనం. కాని ఇందుకు భిన్నముగా నేటి ముసల్మానుల ఆచరణలు గలవు, ఇందుకు భిన్నముగా వారి ఫత్వాలు గలవు.

హజ్రత్ అనస్(రజి) ఇట్లు ఉల్లేఖించిరి. మా వద్ద మద్యం ఉండేది కాదు. కేవలం ఖర్జూర రసం మాత్రమే ఉండేది. దీనినే ఫజీఖ్ మద్యం అని పిలుస్తారు. ఒకసారి నేను నిలబడి అబూ తల్హా మరియు ఇతరులకు ఈ మద్యంను పోస్తున్నాను. ఇంతలోనే ఒక వ్యక్తి మా వద్దకు వచ్చి మీకు ఈ విషయం తెలియలేదా? అని ప్రశ్నించెను. అందుకు మేము ఏ విషయం? అని అడిగినాము. అతడు మద్యం నిషేధించబడినది అని తెలిపెను. మద్యం సేవించు వారు హజ్రత్ అనస్‌తో ఈ కుండలను పగల గొట్టుమని ఆదేశించిరి. ఆ తరువాత మద్యంను గూర్చి గల ఆదేశంను ఎక్కడ చర్చించలేదు, ఎన్నడు మరల మద్యంను సేవించలేదు. (సహి బుఖారి, కితాబు తఫ్సీర్, బాబ్ ఇన్నమల్ ఖమ్రు వ మైసర్....హదీస్ 4617).

ఒకే ఒక ఆదేశం వినిపించింది. ఆ తరువాత ఎన్నడు కూడ మద్యంను గూర్చి చర్చించుకోలేదు. మరొక హదీస్ ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ అబూ తల్హాతో పాటు, హజ్రత్ అబూ దజాన, హజ్రత్ సుహైల్ బిన్ బైజా మొ॥వారు కలసి మద్యం సేవించుచుండిరి. (సహి బుఖారి, కితాబుల్ అష్రబతు, బాబ్ మన్ రఅ ఇన్నల్ యఖ్లతుల్ బసర్.....హదీస్ 5600)

తబూక్ యుద్ధము నుండి తిరిగి వస్తున్నప్పుడు హిజ్రి9 సం॥లో వీరు మరణించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ నబ్వీలో వీరి జనాజ నమాజ్ చదువించిరి. మరణ సమయం వరకు వారికి ఎలాంటి సంతానం లేదు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 317, సుహైల్ బిన్ బైజా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్1990).

హజ్రత్ ఉబాద బిన్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ సఅద్ బిన్ అబి వకాస్ జనాజను మస్జిద్‌కు తీసుకరమ్మని హజ్రత్ ఆయిషా(రజి) ఉపదేశించారు. అనగా జనాజ నమాజ్ చదువించుటకు మస్జిద్‌కు తీసుకరావలెనని సూచించిరి. అందుకు ప్రజలు ఇలా విచిత్రముగా ఎందుకు మాట్లాడుతుందని అనుకోసాగిరి. అందుకు హజ్రత్ ఆయిషా (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం హజ్రత్ సుహైల్ బిన్ బైజా జనాజ నమాజ్‌ను మస్జిద్‌లోనే చదువించారనే విషయాన్ని ప్రజలు ఇంత త్వరగా ఎలా మర్చిపోయారని గుర్తుచేసిరి. (అనువాదం, సహి ముస్లిం, కితాబుల్ జనాయిజ్, బాబ్ అస్సాలాత్ అలా జనాజతు ఫిల్ మస్జిది, హదీస్ 1603, సంపుటి4, పుట 135, నూర్ ఫౌండేషన్)

బహిరంగ ప్రాంతములో జనాజ నమాజ్ చదువాలని వారికి ఆలోచన ఉండెను. కాని వారి ఆ ఆలోచనను మస్జిద్‌లో కూడ జనాజ నమాజ్ చదువవచ్చునని తెల్పుతూ సంస్కరించినారు.

హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ అని మరో అనుచులుండిరి. వారు తమ సోదరుడు హజ్రత్ ఉబైదహ్ హాసీబ్‌తో కలిసి బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. (అసదుల్ ఘాబతు సంపుటి2, పుట 466, తుఫైల్ బిన్ హారిస్, దారుల్ ఫికర్ వ న్నషర్ వతౌజీఉ బెహ్రూత్ 2003).

హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ మరియు హజ్రత్ ముస్జిర్ బిన్ ముహమ్మద్‌ను సోదరులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిరి. వీరు 70 సం॥ల వయసులో 32 హిజ్రి సం॥లో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 38, అత్తుఫైల్ బిన్ హారిస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

మరో అనుచరులు హజ్రత్ అబూ సులైత్ ఉసైరహ్ బిన్ అమర్ యుండిరి. వీరి అసలు పేరు ఉసైరహ్ బిన్ అమర్, కాని వీరి భిరుదు సులైత్. అంతేగాకా వీరు అబూసులైత్ పేరుతో పిలువబడేవారు. వీరి తండ్రి అమర్ కూడ అబూ ఖారిజా అను పేరుతో పిలువబడేవారు. బదర్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెన్నంటే వుండిరి. (అస్‌హాబే బదర్ రచయిత, ఖాజి ముహమ్మద్ సులైమాన్ మన్సూర్‌పూరి. పుట 131, మక్తబ ఇస్లామియా 2015)

వీరు ఖజ్‌రుజ్ శాఖకు చెందిన అద్ది బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. వీరి తండ్రి అబూ ఖారిజ అమర్ బిన్ ఖైస్ కూడ అనుచరులే.(సహబ కరాం యొక్క ఇంసైక్లోఫీడియా డాక్టర్ జుల్ఫుకార్ కాజిం, పుట 508, అబూ సులైత్ ఉసైరత్ బిన్ అమర్‌బైతుల్ ఉలూమ్ లాహొర్).

వీరు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గాడిదల మాంసము తినకూడదని ఆదేశించినప్పుడు దేగులలో గాడిదల మాంసము ఉడుకుచుండెను, అయినను మేము దేగులను బోర్లపోసితిమని వీరి కుమారులు అబ్దుల్లాహ్ ఉల్లేఖించిరి. (అసదుల్ ఘాబా సంపుటి5, పుట 156, అబూ సులైత్ అన్సారి, దారుల్ ఫికర్ వనషర్ వతౌజిఉ బెహ్రూత్ 2003)

హజ్రత్ స'లబ బిన్ హాతిబ్ ఒక అన్సారి అనుచరులుండిరి. వీరు బనూ అమర్ బిన్ ఔఫ్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో వీరు పాల్గొనిరి. (అస్హాబు బదర్, ఖాజి ముహమ్మద్ సులైమాన్ మన్సూర్‌పూరి, పుట 136, మక్తబల్ ఇస్లామీయా 2015).

నేను ముందు తెల్పినట్లుగా ఔస్ తెగకు చెందిన అమ్రూ బిన్ ఔఫ్‌కు చెందినవారు. బదర్ మరియు ఇతర యుద్ధాలన్నింటిలో వీరు పాల్గొన్నారని ఇతర కథనాలలో కూడ గలదు. (సహబ కరాం క ఇంసైక్లోఫీడియా, డాక్టర్ జుల్ఫుకార్ కాజిం, పుట 450, స'లబ బిన్ హాతిబ్ అన్సారి, బైతుల్ ఉలూమ్ లాహొర్).

హజ్రత్ ఉమామ బాహిలి ఈ విధముగా తెల్పిరి. హజ్రత్ సఅలబ బిన్ హాతిబ్ అన్సారి ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఈ విధముగా విన్నవించుకొనెను. ఓ దైవ ప్రవక్త! అల్లాహ్ నాకు సిరిసంపదలు అనుగ్రహించుటకు దుఆ చేయగలరు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. చాలా విచారకరం!. చాలా తక్కువ మంది మాత్రమే అతనికి కృతజ్ఞతలు తెల్పుతారు. ధనమును కాపాడుకొనుటకు శక్తిని కల్గి ఉండరు. దుఆ చేయలేదు. కొంత సమయానికి మరల అతడు తిరిగి వచ్చి నాకు ధనము అనుగ్రహించబడుటకు దుఆ చేయగలరని మరల వేడుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ధనమును కావాలని కోరుచున్నావు, నీకోసం నా ఆదర్శవంతమైన జీవితం చాలదా? అని ప్రశ్నించిరి. మరల వారు (స) ఇట్లనిరి. ఎవరి చేతిలో నా ప్రాణాలు గలవో అతని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను పర్వతాలను బంగారం, వెండి కొండలుగా మారమని ఆదేశించినచో అవి ఆ విధముగానే మారుతాయి. కాని నేను అలా ఆదేశించను. ధనముపై ఎక్కువ మక్కువను పెంచుకోకూడదు. మూడవసారి ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఏ అల్లాహ్ నిన్ను నిజాయితీతో అవతరింపజేసెనో అతని సాక్షిగా నాకు ధనమును ప్రసాదించమని దుఆ చేయగలరు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅలబకు ధనమును ప్రసాదించుమని అల్లాహ్‌తో దుఆ చేసెను. ఉల్లేఖుడు ఇలా తెలిపెను. వారికి కొన్ని మేకలు మాత్రమే ఉండేవి. ఆ దుఆ తరువాత వాటిలో ఎంత శుభము కలిగినదనగా, ఎంతగా వృద్ధి చెందినవనగా అవి చూస్తుండగానే పురుగులు, కీటకాల వలే పెరుగుతూ పోయాయి. పరిస్థితి ఎలా మారిందనగా వాటిని

కాపాల కాయుటకై వారు జొహర్ మరియు అసర్ నమాజ్‌లకు మస్జిద్‌కు కూడ రాలేకపోయారు, అక్కడే చదవడం ప్రారంభించారు. మరల అవి పెరుగుతూ పోగా జుమా నమాజ్ సల్పుటకు కూడ రావడం వీడెను. జుమా రోజు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల మంచి చెడులను గూర్చి తెలుసుకునేవారు. ఆ క్రమంలోనే ఒకరోజు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅలబను గూర్చి తెలుసుకోసాగిరి. అందుకు అనుచరులు అతని వద్ద ఒకలోయ నిండునంత మేకలు గలవు. కావున వాటిని కాపాల కాయుటలో నిమగ్నమై ఉండడం వలనే వారు నమాజ్‌లకు రావడం లేదని తెల్పిరి. మొత్తానికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపట్ల విచారంను వ్యక్తపర్చెను. మూడు సార్లు విచారంను వ్యక్తపర్చెను. ఆ తరువాత జకాత్ సూక్తులు అవతరించినప్పుడు వారి నుండి జకాత్‌వసూలు చేయుటకై ఇరువురిని వారి వద్దకు పంపించిరి. వీరు సఅలబ వద్దకు చేరుకున్నప్పుడు అతడు ఏదో ఒకసాకు చెప్పి జకాత్ చెల్లించకుండానే తిరిగి పంపెను. సఅలబ ఇట్లనెను. మంచిది, నేను ఆలోచిస్తాను. మీరు వేరే ప్రాంతాలకు వెళ్ళాలి కదా! మీరు అక్కడి నుండి వచ్చునప్పుడు రండి అని సమాధానమిచ్చెను. వీరు ఇతర ప్రాంతాలకు వెళ్ళారు, అక్కడి వెళ్ళగా ఒక వ్యక్తి తన వద్ద ఉన్నటు వంటి శ్రేష్టమైన ఒక ఒంటెను జకాత్‌గా చెల్లించెను. వారిట్లనిరి. మేము ఇంత మంచి ఒంటెను అడుగలేదని తెలుపగా, అందుకు వారు మేము మా మనస్పూర్తిగా ఇస్తున్నాము కావున స్వీకరించుమని తెల్పిరి. మొత్తానికి ఇదొక పెద్ద కథనము. వారు జకాత్ తీసుకొనుటకు మరల సఅలబ వద్దకు వెళ్ళగా వారు జకాత్ చెల్లించలేదు, ఈ విషయాన్ని వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వివరించిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఆ సమయంలో ఈ సూక్తి అవతరించినది. వ మిన్ హుం మన్ ఆహద లిల్లాహి ల ఇన్ అతాన మిన్ ఫజ్‌లిహి ........ వబిమా కాను యక్‌జిబూన్ (తౌబ:75-77). ఈ సూక్తి అవతరించిన సమయంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సఅలబ యొక్క సన్నిహితుడు ఉన్నాడు. ఈ సూక్తిని విని అతడు వెంటనే సఅలబ వద్దకు చేరుకొని ఓ సఅలబ నీపై విచారం! అని విచారించెను. అల్లాహ్ తాలా నీ గురించి ఫలాన ఫలాన సూక్తులను అవతరించాడు. వెంటనే సఅలబ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని జకాత్ స్వీకరించమని వేడుకొనెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ నుండి జకాత్ తీసుకోకూడదని అల్లాహ్ తాలా ఆదేశించినాడని తెల్పిరి. ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో వెనుదిరిగెను. ఆ తరువాత కాలంలో హ్రజత్ అబూబకర్ (రజి) వద్దకు జకాత్ స్వీకరించమని వచ్చెను. కాని హ్రజత్ అబూబకర్ (రజి) స్వీకరించలేదు, ఆ తరువాత హ్రజత్ ఉమర్(రజి) వద్దకు జకాత్ తీసుకొని రాగా వారు(రజి) కూడ స్వీకరించలేదు. పైగా ఏ జకాత్‌నైతే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించలేదో అట్టి జకాత్‌ను నేను ఎలా స్వీకరించగలనని సమాధానమిచ్చిరి. ఆ తరువాత వారు హ్రజత్ ఉస్మాన్ (రజి) వద్దకు జకాత్ తీసుకొని రాగా వారు కూడ స్వీకరించలేదు. చివరికి వారు హ్రజత్ ఉస్మాన్ (రజి) కాలంలోనే మృతి చెందిరి. (అసదుల్ ఘాబా సంపుటి1, పుట 325-326, సఅలబ బిన్ హాతిబ్, దారుల్ ఫికర్ వ న్నషర్ వ తౌజిఉ బెహ్‌రూత్ 2003).

ఇక్కడ పేర్కొన్న ఒక సంఘటణ బద్రి అనుచరుని విషయంలోనే జరిగింది. వారు స్వర్గములోకి ప్రవేశించెదరని వాగ్దానము కూడ గలదు. మరోవైపు జకాత్ స్వీకరించని ఒక పెద్ద కథనము కూడ కొనసాగుచున్నది. ఇలా ఎందుకు జరిగిందనే అనుమానం నాలో కల్గింది. ఈ కథనమును చదువినప్పుడు లేదా విన్నప్పుడు మీకు ఇలాంటి అనుమానం కల్గి ఉండవచ్చును. బహుశా ఈ కథనము అసత్యమై ఉండవచ్చును. లేదా మరోకరిదై ఉండవచ్చును. అల్లామా ఇబ్నే హజర్ ఉస్కాలాని కూడ ఈ కథనమును ప్రస్తావిస్తూ ఈ విధముగా వ్రాసారు. ఒక అనుచరుని నుండి జకాత్ తీసుకునేవారు, తరువాత కాలంలో తీసుకోలేదను కథనము సరైనచో ఈ కథనములో పేర్కొన్న వ్యక్తి సఅలబ అయి ఉండకపోవచ్చును. వారి వైపు ఈ కథనమును సూచించడం భావ్యం కాదు. ఎందుకనగా వారు బద్రి అనుచరులు. ఒకవైపు అల్లాహ్ తాలా బద్రి అనుచరులను స్పష్టముగా క్షమించానని తెలుపడం జరిగింది. అంతేగాకా వారిలో దాంబికముగాని మరే విధమైన బలహీనతలు గాని ఉండవు. అల్లామ ఇబ్నే హజర్ ఉస్కాలాని మరల ఈ విధముగా తెలిపెను. ఇబ్నే ఖల్బి తెల్పిన ప్రకారం బద్రి అనుచరులలో అధికులు ఉహద్ యుద్ధంలో మరణించారు. ఇది నగ్న సత్యం. ఇందుకు తగిన మరో ఆధారం ఈ విధముగా కూడ మనకు లభిస్తుంది. ఇబ్నే అబ్బాస్‌ను ఆధారం చేసుకొని పైసూక్తులకు ఇబ్నే మర్దివియా దాన ధర్మాలను గూర్చి ఈ విధముగా వివరించిరి. వారిట్లు పేర్కొనిరి. ఒక వ్యక్తి సఅలబ బిన్ అబి హాతిబ్ అను ఒక వ్యక్తి ఉండవాడు. అతడు అన్సార్ తెగకు చెందినవాడు. ఒక సమావేశంలో వారిట్లు కోరుకొనిరి. ఒకవేళ అల్లాహ్ తాలా మాకు ఈ విధముగా అనుగ్రహించినచో.............. అను పై కథనము కొనసాగింది. వీరు సఅలబ బిన్ అబి హాతిబ్. కాని బద్రి అనుచరుని పేరు మాత్రం సఅలబ బిన్ హాతిబ్ మాత్రమే అని అందరు అంగీకరించారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొన్న ఏ అనుచరుడు కూడ నరకంనకు వెళ్ళడను ప్రస్తావనకు ఈ కథనము బలంను చేకూర్చుతున్నది. పైగా ఆ హదీస్ దైవాదేశంతో తెల్పిన హదీస్. నేను మిమ్ములను క్షమించాను కావున ఇక మీరు మీ ఇష్టం వచ్చినట్లుగా నడుచుకొనుమని తెలిపెను. ఇంతటి గొప్ప స్థాయి ఒకరిదైనప్పుడు వారి హృదయంలో అల్లాహ్ తాలా దాంబికమును ఎందుకు పుట్టించును. ఒకవేళ హృదయంలో దాంబికమున్నచో మరి అల్లాహ్ తాలా స్వర్గంను ప్రతిఫలంగా ఎలా ఇచ్చును?. ఒకవేళ వారిలో దాండికమున్నచో అలాంటి వారిని గూర్చి ఇలాంటి హదీస్ ఏ విధముగా తెలుపబడును?. కావున తెలియునదేమనగా ఇక్కడ వ్యక్తులు వేరు వేరుగా గలరు.

(అల్ అసాబతు ఫిత్తమీజి సహాబ సంపుటి1, పుట 516-517,సఅలబ బిన్ హాతిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

అనగా ఇక్కడ పేర్కొనటు వంటి సఅలబ మరొకరు, బద్రి అనుచరుడు ముందుగానే అమరుడైనాడు. కాని ఇక్కడ ప్రస్తావించబడిన వ్యక్తి సఅలబ బిన్ అబి హాతిబ్. పేర్లు బహుశా కలిసి మెలసి ఉండడం వలన వారికి అర్థం చేసుకోవడంలో పొరపాటు జరిగింది. అందుకే ఇక్కడ సఅలబ బిన్ హాతీబ్ మరిము సఅలబ బిన్ అబి హాతిబ్ అను ఇరువురిని గూర్చి ప్రస్తావించడం జరిగింది. కావున ఇలాంటి పోరపాటు ఏ బద్రి అనుచరుడు కూడ చేయలేడు. అల్లాహ్ తాలా అల్లామ హజర్ బిన్ అస్ఖలానికి ప్రతిఫలమును నిచ్చుగాకా!, వారు ఈ సమస్యను ఎంతో విపులంగా వివరిస్తూ ఆ బద్రి అనుచరునిపై చరిత్రకారులు మోపుచున్న నిందల నుండి వారిని నిర్ధోషులుగా నిరూపించారు.

మరో అనుచరులు హ్రజత్ సాద్ బిన్ ఉస్మాన్ బిన్ ఖిల్దహ్ అన్సారి యుండిరి. కొందరి దృష్టిలో వీరిపేరు సయీద్ బిన్ ఉస్మాన్. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వెనుకడుగు వేసినవారిలో వీరు ఒకరు. తర్వాత అల్లాహ్ తఆలా వారందరిని క్షమించినట్లు పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెలిపెను. వీరు హ్రజత్ ఉఖ్బాకు సోదరులు. ఒకరోజు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హ్రరా ప్రాంతములో గల బహిరే ఇహాబ్ వద్దకు చేరుకొనిరి. ఆ రోజులలో ఆ ప్రాంతం ఆయా అనుచరుల ఆధినంలోనే ఉండేది. అక్కడ వారు తమ పెద్ద కుమారుడు అబాదను ప్రయాణికులకు నీరు త్రాపించు బాధ్యతను అప్పగించి వదిలివెళ్ళిరి. హ్రజత్ అబాద పిన్న వయస్కుడైనందున నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తుపట్టలేకపోయిరి. ఆ తరువాత సఅద్ వచ్చినప్పుడు అబాద వచ్చినటు వంటి ఆ గొప్ప వ్యక్తిని గూర్చి ఆనవాళ్ళు తెలుపగా వారే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని, వారిని ఎందుకు గుర్తుపట్టలేక పోయావని, వెళ్ళుము, వారి వెనకాలే పరుగెత్తి వారి(స)ను కలిసి రమ్మని పంపెను. అందుకు ఆ బాలుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా హుజూర్ (స) వారి తలపై చేయి పెట్టి వారి కొరకు దుఆ చేసిరి. అలా సఅద్ బిన్ ఉస్మాన్ 80 సం॥ల వయసులో మృతి చెందిరి.(అస్సహాబే బదర్, రచయిత ఖాజి ముహమ్మద్ సులైమాన్ మన్సూర్‌పూరి, పుట 148, సఅద్ బిన్ ఉస్మాన్. మక్తబల్ ఇస్లామియా 2015)(అల్ అసాబతు ఫిత్తమిజి స్సహాబ సంపుటి 3, పుట 58, సఅద్ బిన్ ఉస్మాన్ బిన్ ఖల్దత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

హ్రజత్ ఆమిర్ బిన్ ఉమయ్యహ్ నామము గల మరో అనుచరులుండిరి. వీరు హ్రజత్ హష్షామ్ బిన్ ఆమిర్ యొక్క తండ్రి. బదర్‌లో పాల్గొనిరి. ఉహద్‌లో అమరులైరి. వీరు బనూ అద్ది బిన్ నజ్జార్ వర్గానికి చెందినవారు. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 389, ఆమిర్ బిన్ ఉమయ్య(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హ్రజత్ హషామ్ బిన్ ఆమిర్ ఇట్లు ఉల్లేఖించిరి. ఉహద్‌లో అమరులైన వారిని సమాధి చేయుట గురించి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకోగా సమాధి పెద్దగా చేసి ఇద్దరిని లేదా ముగ్గురిని ఒకే సమాధిలో దింపండి, పవిత్ర ఖుర్‌ఆన్ ఎక్కువ తెలిసిన వారిని మొదట దింపండని వారు ఆదేశించిరి. మరల హ్రజత్ హషామ్ బిన్ ఆమిర్ ఇట్లు తెల్పిరి. మా తండ్రి గారైన హ్రజత్ ఆమిర్ బిన్ ఉమయ్యహ్ ఇద్దరి కంటే ముందే సమాధిలో దింపబడిరి. (సునన్ తిర్మిజి, అబువాబు ఫజాయిలుల్ జిహాద్, మా జఅ ఫి దఫిని ష్షుఅదఅ హదీస్ 1713)

హ్రజత్ ఆమిర్ కుమారుడు హష్షామ్ బిన్ ఆమిర్ ఒకసారి హ్రజత్ ఆయిషా(రజి) వద్దకు వెళ్ళగా వారు ఆమిర్ ఎంత గొప్ప వ్యక్తియే అని పొగిడిరి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ਕਾਦੀਆਨ
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 03-10 JAN 2019 Issue No. 01-02

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

కాని ఆ తరువాత వారి సంతానం ముందుకు కొనసాగలేదు. (అసదుల్ ఘాబా సంపుటి3, పుట 12, ఆమిర్ బిన్ ఉమయ్యా, దారుల్ ఫికర్ అన్నషర్ వ తౌజీఉ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ అమర్ బిన్ అబీ సరహ్ ఒక అనుచరులుండిరి. వఖ్దీ గారు వారి పేరును మఅమ్మిర్ బిన్ అబి సరహ్ అని పేర్కొనెను. వీరు బనూ హారిస్ బిన్ ఫహర్ వర్గానికి చెందినవారు. వీరి మరోపేరు అబూ సయిద్, 30 హిజ్రి సం॥లో మదీనా మునవ్వరహ్‌లో హజ్రత్ ఉస్మాన్ కాలములో వీరు మృతి చెందిరి. వీరి సోదరుడు వహబ్ బిన్ అబి సరహ్ ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసినవారిలో ఒకరు. సోదరులు ఇద్దరు బదర్ యుద్ధములో పాల్గొన్నారు. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో కూడ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరి సంతానం ముందుకు సాగలేదు. (అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 724-725, అమర్ బిన్ అబి సరహ్, దారుల్ ఫికర్ వన్నషర్ వ తౌజీఉ బెహ్‌రూత్ 2003)

మక్కా నుండి మదీనాకు హిజ్రత్ చేసినప్పుడు వీరు హజ్రత్ కుల్సూమ్ బిన్ హదమ్ గృహంలో బస చేశారు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 318, మఅమ్మిర్ బిన్ అబి సరహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

మరొక అనుచరులు అస్మ బిన్ హుసేన్. వీరు బనూ ఔఫ్ బిన్ ఖజ్‌రజ్ వర్గమునకు చెందినవారు. వారి సోదరుడు హుబైల్ బిన్ వబర్త్ తమ తాతగారైన వబర్త్‌కు తమను తాము అంకితం చేసుకొనిరి. వీరు వీరి సోదరులు బదర్‌లో పాల్గొనిరి. కొందరు వీరు బదర్ యుద్ధంలో పాల్గొనలేదని పేర్కొన్నారు.(అస్సహాబ్ బదర్ ఖాజి ముహమ్మద్ సులైమాన్ మన్సూర్‌పూరి, పుట 177, అస్మా బిన్ అల్ హుసైన్, మక్తబల్ ఇస్లామియా 2015) కొందరు మాత్రం వారు బదర్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు.

మరొక అనుచరులు హజ్రత్ ఖలీఫా బిన్ అద్ది, వీరి పేరు విషయంలో కూడ భేదాభిప్రాయములు గలవు. వీరి పేరును కొందరు ఖలీఫా బిన్ అద్ది అని పేర్కొనగా మరి కొందరు ఉలైఫా బిన్ అద్ది అని పేర్కొన్నారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉలైఫా బిన్ అద్ది బిన్ అమరు బిన్ మాలిక్ బిన్ అమ్రూ బిన్ మాలిక్ బిన్ అలి బిన్ బయాజ బదర్ యుద్ధములో పాల్గొనిరి. (అసదుల్ ఘాబా, సంపుటి1, పుట 710-711, ఖలీఫత్ బిన్ అద్ది, దారుల్ ఫికర్ అన్నషర్ వ తౌజీఉ బెహ్‌రూత్ 2003)(అస్సహాబే బదర్ ఖాజి ముహమ్మద్ సులైమాన్ మన్సూర్‌పూరి, పుట 179, ఉలైఫత్ బిన్ అద్ది మక్తబల్ ఇస్లామియా 2015)

బదర్ యుద్ధము కంటే ముందు ఇస్లాంలో చేరిరి. అందరి కన్న ముందు బదర్ యుద్ధములో పాల్గొని బద్రి అనుచరులను అదృష్టంను పొందిరి. ఆ తరువాత వీరు ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధము తర్వాత వీరి గురించి ఎలాంటి సమాచారము అందుబాటులో లేదు. చాలా కాలం వరకు వీరిని గూర్చి ఎలాంటి సమాచారం అందుబాటులోకి రాలేదు. కాని హజ్రత్ అలీ ఖిలాఫత్‌లో సంభవించిన యుద్ధములన్నిటిలో వీరు పాల్గొన్నట్లు తరువాత ఆధారాలు లభించాయి. వీరు అలీతో కలసి యుద్ధాలు చేసినట్లు గలదు, కాని ఆ తరువాత వీరి మరణంను గూర్చి మరల ఎలాంటి ఆధారం లభించలేదు. (హబీబే కిబ్రియాకే తీన్ సౌ అస్‌హాబ్, తాఇబుల్ హాషిమి, పుట 221, ఖలీఫతు బిన్ అద్ది, అల్ ఖమర్ ఎంటర్‌ప్రైజెస్ లాహోర్ 1999).

మరొక అనుచరులు హజ్రత్ మఆజ్ బిన్ మఅస్. బిరె మవూన సంఘటనలో వీరు అమరులైరి. వీరి తండ్రి గారి పేరు నా అస్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. వీరు ఖజ్‌రుజ్ తెగకు చెందిన జర్కి వర్గానికి చెందినవారు. కొన్ని కథనాల ప్రకారం వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొని బిరే మవూన సంఘటలో మరణించిరి. మరి కొన్ని కథనాల ప్రకారం వీరు బదర్ యుద్ధంలో గాయపడినారు, ఆ గాయం వలనే మరణించినట్లు గలదు. (అసదుల్ ఘాబా సంపుటి5, పుట 196, మఅజ్ బిన్ మఅస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003), వీరితో పాటు వీరి సోదరుడు ఆయిజ్ బిన్ మాజ్ కూడ బదర్ యుద్ధములో పాల్గొనిరి.(అసదుల్ ఘాబా సంపుటి3, పుట 147, ఆయిజ్ బిన్ మఅస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003),

సులహ్ ఉదేబియా తరువాత ఘత్ఫాన్ తెగకు చెందిన కొందరితో కలసి హుయైయిన బిన్ అసన్ అడివిలో మేస్తున్నటువంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలపై దాడి చేసి, వాటికి కాపలాగా నియమించబడిన వ్యక్తిని హతమార్చి, అతని భార్యను ఎత్తుకుపోతూ ఒంటెలను కొట్టుకపోవడం జరిగింది. ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియగానే వెంటనే ఆ ముటాను వెంబడించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎనమిది మంది ప్రయాణికులను పంపిరి. వారిలో హజ్రత్ మఅజ్ బిన్ మఅస్ ఒకరు.

ఈ సందర్భము గూర్చి ఒక కథనము కూడ గలదు. ఆ 8 మందిలో హజ్రత్ అబూ అయ్యాష్ కూడ ఒకరు. వారిని పంపుటకు ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ అయ్యాష్‌ను నీ గుర్రమును నీకన్న ఎక్కువ వేగంగా పరుగెత్తించు వ్యక్తి ఇవ్వుమని సూచించిరి. అందుకు అబూ అయ్యాష్ ఓ రసూలుల్లాహ్! నేను అందరి కన్న ఎక్కువ వేగంగా పరుగెత్తించ గలనని విన్నవించెను. అలా విన్నవించిన తరువాత 50 అడుగులు పరుగెత్తించగానే గుర్రము అతనిని క్రిందపడ వేసెను. అందుకు నేను చాలా బాధ పడ్డానని అబూ అయ్యాష్ తెలిపెను. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే నీ గుర్రాన్ని ఇతరులకు ఇచ్చినచో బాగుండునని తెల్పిరి. కాని నేను అందరి కన్న మంచిగా స్వారి చేయగలనని సమాధానమిచ్చితిని. ఆ తరువాత బనూ జరీఖ్ ప్రజలు తెల్పినట్లు ఆ గుర్రంపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మఅజ్ బిన్ మఅస్‌ను లేదా ఆయిజ్ బిన్ మఅస్‌ను స్వారి చేయించారు. (తారీఖే తిబ్రాని, సంపుటి 3, పుట 113-115, ఘజ్వాత్ జి ఖర్ద్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2002)(సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 486, బాబ్ ఘజ్వాత్ జి ఖర్ద్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2009).

హజ్రత్ సాద్ బిన్ జైదుల్ అష్‌అలి నామము గల మరో అనుచరులుండిరి. వీరు అన్సార్‌కు చెందిన బనూ అబ్దుల్ అష్‌అలి వర్గానికి చెందినవారు. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. బైఅత్ ఉఖ్బాలో కూడ పాల్గొన్నారని కొందరి అభిప్రాయము. బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధములతో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. బనూ ఖురైజ్ ఖైదీలను వీరి చేతుల ద్వారానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. అందుకు ప్రతిఫలంగా వారు నజద్ నుండి గుర్రాలను ఆయుధాలను కొనుగోలు చేసిరి.

(అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 217-218, సఅద్ బిన్ జైద్ బిన్ మాలిక్ దారుల్ ఫికర్ వన్నషర్ వ తౌజీఉ బెహ్‌రూత్ 2003).

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సాద్ బిన్ జైద్ ఒక నజ్రాని ఖడ్గము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కానుకగా ఇచ్చిరి. వారు సల్లం ఆ ఖడ్గమును హజ్రత్ ముహమ్మద్ బిన్ సల్మాకు బహుకరించి, దీనితో అల్లాహ్ మార్గములో యుద్ధము చేయుము, ప్రజలు పరస్పరం విభేదాలకు గురైనప్పుడు దీనిని రాయికేసి కొట్టి, గృహములో ప్రవేశించుము. (అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 216, సఅద్ బిన్ జైద్ అష్‌అలి, దారుల్ ఫికర్ వన్నషర్, వ తౌజీఉ బెహ్‌రూత్ 2003).అనగా ఎలాంటి పీడనము, కుట్రలకు పాల్పడకుమని ఉపదేశించిరి.

ఒకరు మరొకరి తలలు నరుక్కొంటున్న నేటి ముస్లిములు కూడ ఈ విషయములను పాటించేటట్లు అల్లాహ్ తఆలా అనగ్రహించుగాక! తద్వారా శాంతి ఏర్పాటగుగాక! ఈ అనుచరుల స్థాయిని అల్లాహ్ తఆలా పెంచుచుపోవుగాక! పుణ్యములు, త్యాగములు చేయువారిగా, విధేయత, వినమ్రత ప్రకారము తమ జీవితములను గడుపువారిగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz